بِسۡمِ اللهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُهٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِهِ الۡكَرِیۡمِ    وَعَلٰی عَبۡدِهِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَكُمُ اللّٰهُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly **BADAR**
Qadian

www.akhbarbadrqadian.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 6
సంచిక 30
వార్షిక చందా 575/-రూ॥

**29 జులై, 2021 క్రీ, శ.**    **29 వఫా 1400 హి, శ.**
**18 జుల్ హజ్ 1442 హి, ఖ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَوۡ اَنَّ اَھۡلَ الۡكِتٰبِ
اٰمَنُوۡا وَاتَّقَوۡا لَكَفَّرۡنَا عَنۡھُمۡ
سَیِّاٰتِھِمۡ وَلَاَدۡخَلۡنٰھُمۡ جَنّٰتِ النَّعِیۡمِ

అనువాదం: పవిత్ర గ్రంథమును అందుకొనిన వారు విశ్వసించి, అల్లాహ్ ధర్మమును పాటించి యుండినచో మేము తప్పక వారి పాపములు వారి నుండి దూరము చేసి యుండేవారము. మేము తప్పక వారిని వరములు గల స్వర్గములలో ప్రవేశింపజేసియుందుము.
( మాయిదా: 66).

వాస్తవాలతో, ఆధారలతో సమ్మేళనం చేసిన ఈ సంపూర్ణ గ్రంధము నుండి అల్లాహ్ అనుగ్రహం, కరుణలతో ఈ దాసుడే మసీహ్ మౌవూద్ అని కేవలం సాక్షాధారలతో నిరూపించడమే కాకుండ ఇస్లాం సజీవమైన, మరియు స్వచ్ఛమైన ధర్మమని కూడ నిరూపించడం జరిగినది.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

గుర్తుంచుకొవలసిన విషయం ఏమనగా: వాస్తవాలతో, ఆధారలతో సమ్మేళనం చేసిన ఈ సంపూర్ణ గ్రంధము నుండి అల్లాహ్ అనుగ్రహం, కరుణలతో ఈ దాసుడే మసీహ్ మౌవూద్ అని కేవలం సాక్షాధారలతో నిరూపించడమే కాకుండ ఇస్లాం సజీవమైన, మరియు స్వఛ్ఛమైన ధర్మమని కూడ నిరూపించడం జరిగినది. బ్రాహ్మనుల వలే, ఆర్యులవలే మేము కూడ భగవంతుడు ఒక్కడే అని విశ్వాసించుతామని ప్రతిజాతి వారు తమనోటి వెంట సాక్షం ఇచ్చినప్పటికి ఆరాధ్యవాగ్దాతలు మాత్రం పురాణములలో అణువణువును దైవత్వంలో భాగమని, ఇదే సృష్ఠి ఆదినుండి కొనసాగుచున్నదనే సాంప్రధాయమును కల్గి యుండిరి. అయినప్పటికి ఈ జాతులన్ని దేవుని ఉనికిపై విశ్వాసభరితమైన నిదర్శనమును చూపించలేవు. అంతేగాకా దేవుని దైవత్వంపై వీరికి మనస్పూర్తిగా నమ్మకం లేదు.*అందువలనే మేము కూడ భగవంతుడు ఒక్కడే అని విశ్వాసించుతాము అని వారు అను నది కేవలం ఒక ప్రకటణ మాత్రమే. కావున వారి ఈ ప్రకటణలు స్వఛ్ఛమైన ఆరాధనల స్థితిని వారి హృదయాలలో ఏర్పర్చలేవు. ఇలాంటి వారు దేవుడు ఒక్కడే అని విశ్వసించడం ఏమోగాని వాస్తవానికి వారికి దేవుని పైనే ఖఛ్ఛితమైన విశ్వాసం ఉండదు. పైగా వారి హృదయాలు అంధాకారంతో నిండి యున్నవి.

గుర్తుంచుకొవలసిన మరో విషయం ఏమిటనగా : దేవుడు ఎప్పటి వరకైతే తనంతట తానే తన నిదర్శనములతో గుర్తింపబడడో, అప్పటివరకు మానవుడు తన శక్తి సామార్ధ్యములతో సర్వాంతర్యామి అయిన ఆ దైవంను కనుగొనలేడు. అదే విధముగా ఎప్పటివరకైతే దేవుడు తన స్వఛ్ఛమైన అనుబంధపు హస్తమును మనకు అందించడో అప్పటి వరకు మనము అతనితో స్వఛ్ఛమైన అనుబంధమును ఏర్పర్చుకోలేము. మరియు ఎప్పటివరకైతే అధ్వితీయుడైన దైవం నుండి ఒక తేజస్సు మన హృదయంలో ప్రవేశించదో అప్పటివరకు మన మదిలో గల అపవిత్రత దూరం కాజాలదు. కేవలం ఖుర్ఆన్ మజీద్‌ను అనుసరించడం వలనే ఆ అనుబంధము లభించునని నేను ప్రత్యక్ష సాక్షమును ప్రవేశ పెట్టుచున్నాను కావున వీక్షించుము. నేడు మరే ఇతర దైవ గ్రంధాలలో మనకు ఈ జీవనజ్యోతి లభించదు. ఆకాశం క్రింద స్వఛ్ఛమైన ఇష్టసఖుని రూపంను చూపించు గ్రంధము ఇది ఒక్కటే. అనగా పవిత్ర ఖుర్ఆన్.

నాజాతి ప్రజలు నాపై ఎన్ని విధాల అభాండాలు వేసినను నేను ఆ అభాండాలను పట్టించుకోను. ఒకవేళ నేను వాటికి భయపడి ఋజుమార్గంను వీడినచో అది చాలా దుర్మార్గమగును. దేవుడు ఒక వ్యక్తికి తానే స్వయంగా తన దివ్యదృష్ఠిని ప్రసాధించి, తానే స్వయంగా అతనికి మార్గదర్శనం చేస్తు, అతనికి తన సంభాషణలతో సత్కరించుచు, అతని సత్యత కొరకు వేల నిదర్శనములను చూపించినప్పుడు కేవలం వ్యతిరేకుల అభాండాలకు భయపడి తేజోవంతమైన సత్యనిదర్శనం నుండి ఆ వ్యక్తి తన ముఖం చాటు చేసుకోగలడని వ్యతిరేకులు ఎలా భావించుచున్నారు. అంతేగాకుండ వ్యతిరేకులు అంతర్గతంగా, బహిర్గతంగా నా లోపాలను అన్వేషించుచున్నప్పటికి నాకు ఎలాంటి అభ్యంతరము లేదు. ఎందుకనగా వారి అన్వేషణలో కూడ నా మహత్యమే బహిర్గత మగును. ఒకవేళ నాలో అనేక లోపాలు ఉన్నచో, అంతేగాక వారు నాగూర్చి ప్రకటించినట్లుగా నేను చేసిన వాగ్దానంను నెరవేర్చని వానిని, అసత్యడుని, మోసగాడిని, ఇతరుల ఆస్థిని కొట్టేసేవాడిని, అన్యాయంగా ఆర్జించేవాడినే, జాతిని చీల్చేవాడిని, అల్లకల్లోల స్థితిని సృష్ఠించే వాడిని, పాపిని, దురాచారిని, దేవునిపై విశ్వాసం లేని వాడిని, మంచివారి, మేలు కోరువారిపట్ల అసభ్య పధజాలం ఉపయోగించే వాడినే అయినచో, అంతేగాక నా వ్యక్తిత్వంలో చెడు, పోకిరితనం, తుచ్ఛకోరికలు ఉండి నేను కేవలం ప్రపంచమును మోసం చేయుటకే ఈ దుఖానంను కొనసాగించుచున్నచో, నవూజుబిల్లాహ్ మరల వారు నాగూర్చి తెల్పినట్లుగా నాకు దేవునిపై నమ్మకం లేనిచో, మరియు నాలో ప్రపంచములో గల చెడులన్ని ఉన్నచో, ఇలా అన్ని రకాలు దుష్ఠత్వంలు నాలో ఉన్నప్పుడు, ఇతరులపై నేను దౌర్జన్యం చేయుచున్నప్పుడు, అనేకుల సంపాధనను నేను తినుచున్నప్పుడు, దేవదూతల గుణం కల్గిన వారిని నేను అనభ్య వధజాలంతో గుర్తుచేసుకొనుచున్నచో, అందరికన్న ఎక్కువ మోసగాడిని నేనే అయినచో, చెడ్డవాడిని, దుర్మార్గున్ని, అసత్యకోరుడని నేనే అయినచో మరి దేవదూతల లక్షణం కల్గిన మీరు నాతో సత్య, అసత్య పోటిలలో పాల్గొనప్పుడు వ్యతిరేకులు ఓడిపోవుటలో గల రహస్యం ఏమిటో? నా నాశనం కొరకు ప్రార్ధనలు చేసిన మీరు ఎందుకు నాశనం అగుచున్నారు?

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

**అంతర్గత, బహిర్గతల పరిశుద్ధతల ప్రాధాన్యత:-**

❖ హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు సమాధుల ముందు నుండి వెళ్ళుచూ ఇలా తెలిపారు: వీరు శిక్షించబడుచున్నారు. ఏదో పెద్ద పాపం చేసినందుకు శిక్షించబడడం లేదు. మరల హుజూర్ (స) ఇలా తెలిపారు: వీరిలో ఒక చాడీలు చెప్పేవాడు. మరొకరు మూత్రం పోసుకున్నప్పుడు శుభ్రముగా కడుక్కునే వాడు కాదు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి మరల ఇలా తెలిపారు: ఇలా తెలిపిన తరువాత హుజూర్ (స) ఒక పచ్చని చెట్టుకొమ్మని తీసుకొని దానిని రెండు ముక్కలు చేశారు. ఆ రెండు ముక్కలను ఆ రెండు సమాధులలో నాటారు. మరల ఇలా తెలిపారు: ఈ కొమ్మలు ఎండిపోనంత వరకు వీరి శిక్షలను తగ్గించబడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు:

“ మేము దేవదూతలను, దైవ గ్రంథాలను, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అహదీస్ లను, స్వర్గ నరకములను, సమాధి శిక్షలను, దైవాభిష్టమును, ప్రళయ దినము వంటి వాటిని స్వశ్ఛమైన మనస్సుతో విశ్వసించుతాము. అదే విధముగా ఆంశాల విశ్లేషణను దైవాధార ముగానే సూచిస్తాము. ఎందుకనగా ఆంశాల భావాలను విశ్వసించి, వాటి విశ్లేషణను దైవానికి వదిలి వేయడమే ధర్మపరిరక్షణ అవుతుంది. ”

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 134, ప్రచురణ ఖాదియాన్ 2003)

❖ హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఒకవేళ ముసల్మానులలో ఏ ఒక్క ముసల్మానుడి ముగ్గురు పసి పిల్లలు ఏ కారణం చేతనైన మృతి చెందినచో అల్లాహ్ వారి తల్లిదండ్రులను తన దయాదాక్షణ్యాల ద్వారా తప్పకుండా స్వర్గంలో చేర్చుతాడు.

(సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్ సంపుటి 2, ప్రచురణ 2006, ఖాదియాన్).

# జుమా ప్రసంగము

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఆదేశానుసారం యమన్ నుండి క్రైస్తవులను, యూదులను హజ్రత్ ఉమర్ రజి బహిష్కరించినప్పుడు, వారి భూభాగాలను కొనుగోలు చేసిన ఆంశంను గూర్చిన అనేక కథనాలు మనకు లభిస్తున్నాయి. ఈ ఆంశంను గూర్చియే మరల తెల్పుచూ వారు రజి ఇలా పేర్కొన్నారు: యమన్‌కు చెందిన క్రైస్తవులు, యూదుల వద్ద ఉన్నటు వంటి భూములు అటవి భూములు. అయినా కూడ హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు ఆ భూములను క్రైస్తవులు మరియు యూదుల నుండి కొనుగోలు చేసి, వారిని అరబ్ ద్వీప ఖండమునుండి బహిష్కరించారు.

ఒకసారి హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో చాలా తీవ్రమైన కరువు కాటకాలు ఏర్పడ్డాయి. మదీనా మరియు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలలో ఆయా కరువు ప్రభావం చాలా తీవ్రముగా కనబడసాగింది. గాలులు వేగంగా వీస్తున్నప్పుడు మట్టి ఇసుక వలే ఎగిరి వచ్చేది. ఈ కారణం చేత ఆ సంవత్సరమునకు ఆముర్రమాద్ అని నామకరణం చేశారు. అనగా ఇసుక సంవత్సరం అని అర్థం.

మస్జిదేనబ్వీలో అందరి కంటే ముందుగా హజ్రత్ ఉమర్ రజి కాలంలో వరుసగా చాపలను పర్చడం ప్రారంభించారు. ప్రారంభ కాలంలో ప్రజలు సజ్దా నుండి పైకి లేవగానే తమ చేతులను దులుపుకునేవారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి చాపలను వరుస క్రమంలో పర్చాలని ఆదేశించారు. వాటిని అఖీఖ్ నుండి తీసుకవచ్చి మస్జిదేనబ్వీలో పరిచారు.

హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో అనగా హిజ్రి 17వ సంవత్సరంలో మస్జిదే నబ్వీ విస్తీర్ణాన్ని పెంచడం జరిగింది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మస్జిద్ పచ్చి ఇటుకలతో నిర్మించారు. పై కప్పును ఖర్జూరపు ఆకులు మరియు కొమ్మలతో కప్పివేశారు. ఖర్జూరపు మొండపు భాగాలను స్థంబాలుగా వాడారు.

హజ్రత్ ఉమర్ రజి కాలంలోనే మొట్టమొదటి సారిగా జనాభా లెక్కల కార్యక్రమమును ప్రారంభించడం జరిగింది. వారు రజి లేక్కలు వేయించి అందుకు అనుగుణముగా ప్రజల ఆకలిని తీర్చడం కోసం రేషన్ పంపిణి వ్యవస్థను ప్రారంభించారు.

హజ్రత్ ఉమర్ కాలములో దేశములను రాష్ట్రములలో విభజించబడెను. పాలన సౌలభ్యము కొరకు హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్‌హు హిజ్రి 20వ సం॥లో తమ అధీనములో వున్న దేశములను ఎనిమిది రాష్ట్రములలో విభజించిరి.

నిర్వహణ అధికారితో ఇట్లు ప్రతిజ్ఞ చేయించబడేది. అతడు టర్కీ అశ్వముపై స్వారీ చేయడు, ఖరీదైన దుస్తులు ధరించడు, జల్లెడ పట్టిన పిండి తినడు, ద్వారము వద్ద కాపలా మనిషిని నిలుపడు, అవసరమ్ను ప్రజల కొరకు తమ తలుపులను ఎల్లప్పుడు తెరిచే వుంచును. ఈ సూచనలు నిర్వహణ అధికారులందరికి ఇవ్వబడేవి, ప్రజలలో వినిపించబడేవి.

అహ్మదియ్యాహ్ ఇన్‌సైక్లోపీడియా తయారు చేయబడినది. అది నేడు ప్రారంభించబడును. కేంద్ర ఆర్కై, రిసెర్చ్ విభాగము దీనిని తయారు చేసినది. కొంత కాలము క్రితము వారు దీని పని ప్రారంభించిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పుడీ వెబ్‌సైట్ ఆన్‌లైన్ రూపంలో జమాఅత్ సభ్యులకు అందుబాటులో వుంటుంది. ఇప్పుడు దీనిని ahmadipedia.org ద్వారా పొందవచ్చును.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 02 జులై 2021, ( 02 వఫా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ప్రస్తుతం హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రస్తావన కొనసాగుచున్నది. కావున నేడు కూడ వారి రజి ప్రస్తావనయే కొనసాగుతుంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఆదేశానుసారం యమన్ నుండి క్రైస్తవులను, యూదులను హజ్రత్ ఉమర్ రజి బహిష్కరించినప్పుడు, వారి భూభాగాలను కొనుగోలు చేసిన ఆంశంను గూర్చిన అనేక కథనాలు మనకు లభిస్తున్నాయి. ఈ ఆంశంను గూర్చియే మరల తెల్పుచూ వారు రజి ఇలా పేర్కొన్నారు: యమన్‌కు చెందిన క్రైస్తవులు, యూదుల వద్ద ఉన్నటు వంటి భూములు అటవి భూములు. అయినా కూడ హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు ఆ భూములను క్రైస్తవులు మరియు యూదుల నుండి కొనుగోలు చేసి, వారిని అరబ్ ద్వీప ఖండమునుండి బహిష్కరించారు. అవి అటవి భూములే అయినందున, రాజ్య నిబంధనల మేరకు వాటిపై సర్వాధికారములు ప్రభుత్వానికే ఉండును. హజ్రత్ ఉమర్ రజిఆయా భూములను వారి నుండి లాగుకోకుండా వాటిని కొనుగోలు చేశారు. ఈ ఆంశంను గూర్చి ఫతహుల్ బారికి చెందిన బుఖారి విశ్లేషణలో ఒక హదీస్ ఈ విధముగా గలదు: అన్ యహయా బిన్ సయీదిన్ అన్న ఉమర అజ్‌లా నజ్‌రానవల్ యహూద వన్నసార వష్‌తరా బయాజ అర్జీహిం వ కురూమహుం అనగా అనగా యహయ బిన్ సయీద్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ఉమర్ నజ్రాన్‌కు చెందిన అన్యారాధులను మరియు క్రైస్తవులు, యూదులను దేశబహిష్కరణ చేసి, వారి భూములను , తోటలను కొనుగోలు చేశారు. ఇక్కడ తెలియు విషయమేమనగా, యూదుల వద్ద ఉన్నటు వంటి భూములు సారవంతమైన భూములు కావు. ఒకవేళ అవి సారవంతమైన భూములే అయినచో వాటికి యజమానులు ముసల్మానులై ఉంటారు. ఒకవేళ అవి ముసల్మానుల భూములే అయినచో వాటిని యూదుల నుండి కొనుగోలు చేయవలసిన అవసరమే ఉండేదికాదు. నిశ్చయముగా అవి అటవి భూములు. భారతదేశ భూములు కూడ అటవి భూముల పరిధి లోకే వస్తాయి. కాని ఇక్కడ హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఆయా భూములను అటవి భూములుగా నిర్ధారించి వారి నుండి లాగుకోకుండా వాటిని కేవలం కొనుగోలు చేశారు. బహుశా ఎవరైన అవి సారావంతమైన భూములు గాని, అటవి భూములు గాని కాకుండా ఇతరాత్ర భూములై ఉండ వచ్చును కదా! అని ఆలోచించవచ్చును. ఇలాంటి ఆలోచనలు సరైనవి కావు. వారికి ఇస్లామీయ ధర్మశాస్త్ర పరిజ్ఞాన అవగాన ఏ మాత్రం లేదు. ఇస్లాం సారవంతమైన భూములు, అటవి భూములు గాకుండా మరే విధమైన భూముల పేర్లను పేర్కొనలేదు. హాం పనికి రాని, ఎవరి యాజమాన్య హక్కులేని బంజరు భూములు ఉంటే ఉండవచ్చును. కాని వాటిని కూడ ప్రభుత్వ భూములే అంటారు. ఏది ఏమైనప్పటికి నజ్రాన్ ప్రాంతంలో ఉన్నటు వంటి యూదులు, క్రైస్తవులు, అన్యారాధుల భూములు సారవంతమైన భూములే అయినను లేక అటవి భూములే అయినను హజ్రత్ ఉమర్ రజి వాటిని సాగుచేసే వారినే వాటి యజమానులుగా గుర్తిస్తూ వారి నుండి ఆయా

భూములను కొనుగోలు చేశారు. (ఇస్లాం అవుర్ మల్కియత్ జమీన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 21, పుట 444, 478, 479).

యుద్ధరంగంలో పట్టుబడున వారిని గాకుండా ఇతరాత్రులను బానిసలుగా చేసుకోకూడదని ఇస్లామీయ ఆదేశాన్ని గూర్చి తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పుచున్నారు: అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు: తురీదూన అరజద్దునియా అనగా ఓ ముసల్మానులారా! మీరు కూడ ఇతర జాతుల వలే అన్యజాతుల వారిని పట్టుకొని మీ శక్తిని, మీ సామర్థ్యమును పెంచుకోవాలని భావిస్తున్నారా!. వల్లాహు యురిదుల్ ఆఖిరత అనగా మీరు ప్రపంచీకుల వలే వ్యవహరించాలని అల్లాహ్ తాలా కోరుకోవడం లేదు. ప్రతిఫలముల దృష్ట్యా ఉత్తమమైన మార్గములో మిమ్ములను నడిపించాలని అల్లాహ్ తాలా భావిస్తున్నాడు. ఆ మార్గములు పరలోకములో కూడ అల్లాహ్ ప్రీతిని,అభిష్టమును పొందుటకు అర్హులను చేయును.దేవుని ప్రీతిని, అభిష్టమును పొందడం కొరకు యుద్ధ రంగంలో పట్టుబడిన వారిని తప్ప మరెవరిని కూడ ఖైధీలుగా బంధించకుము అనే ఆదేశానుసారంగా నడుచుకోండి. మొత్తానికి యుద్ధ ఖైధీలను గాకుండా మరెవరిని కూడ ఖైధీలుగా బంధించుటకు ఇస్లాం అనుమతిని ఇవ్వలేదు. ఈ ఆదేశాన్ని ముసల్మానులు ఆరంభము నుండి కఠినముగానే ఆచరిస్తూ వచ్చారు. హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా ఖిలాఫత్ కాలంలో ఒకసారి యమన్ నుండి ఒక బృందం వచ్చింది. వారు హజ్రత్ ఉమర్ రజి సన్నిధికి చేరుకోని "ఇస్లాంప్రభుత్వానికి ముందు క్రైస్తవులు మమ్ములను ఎలాంటి యుద్ధం లేకుండానే పట్టుకొచ్చి బానిసలుగా బంధీంచేవారని, వాస్తవానికి మేము స్వతంత్రత కల్గిన తెగవారమని, కావున మీరు మాకు ఈ బానిసత్వం నుండి విముక్తిని కల్పించగలరు " అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా వారితో ఇది ఇస్లాం ప్రభుత్వానికి ముందు జరిగిన ఘటన. అయినా కూడ నేను ఈ విషయంలో నిజనిజాలను తెలుసుకుంటాను. ఒకవేళ మీ ఫిర్యాదు సరైనచో వెంటనే మీకు స్వతంత్రతను కల్పిస్తాను అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇరు ప్రభుత్వాల పాలన విధానాల వ్యత్యాసమును తెల్పుచూ ఇలా అన్నారు. హజ్రత్ ఉమర్ రజి ఇస్లామీయ బోధనలకు అనుగుణముగా నడుచుకున్నారు, ఆయా బృంద సభ్యులకు స్వతంత్రాన్ని కల్పించారు. కాని అందుకు భిన్నముగా నేడు యూరప్‌లో ఏమి జరుగుచున్నదని చూసినచో యురోపియన్‌లు తమ వ్యాపారాల కొరకు మరియు వ్యవసాయం చేయడం కొరకు 19 శతాబ్ధపు ప్రారంభపు రోజుల వరకు బానిస వ్యవస్థను కొనసాగిస్తూ వచ్చారు. ఇస్లాం చరిత్రను చూసినచో ఇస్లామేతర ఏ వ్యక్తిని కూడ బానిసగా కొనసాగించినట్లు గాని, ఆయా బానిసల ద్వారా జాతీయ స్థాయిలో వ్యాపారాలు, వ్యవసాయాలు చేసి అభివృద్ధి సాధించిన దాఖాలలు గాని మనకు ఎక్కడ కనిపించవు. (ఇస్లాం కా ఇఖ్తసాది నిజాం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పుట 26-27) ఇలాంటి వ్యవస్థకు ఇస్లాంలో ఎక్కడ చోటు లేదు.

ఒకసారి హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో చాలా తీవ్రమైన కరువు కాటకాలు ఏర్పడ్డాయి. మదీనా మరియు చుట్టు ప్రక్కల ఉన్నటువంటి ప్రాంతాలలో ఆయా కరువు ప్రభావం చాలా తీవ్రముగా కనబడసాగింది. గాలులు వేగంగా వీస్తున్నప్పుడు మట్టి ఇసుక వలే ఎగిరి వచ్చేది. ఈ కారణం చేత ఆ సంవత్సరమునకు ఆముర్రిమాద్ అని నామకరణం చేశారు. అనగా ఇసుక సంవత్సరం అని అర్ధం. (తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 508, 18సం॥ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1987).

ఔఫ్ బిన్ హారిస్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు. ఆ సంవత్సరాన్ని ఆముర్రిమాద్‌గా ప్రకటించారు. అనగా ఇసుక కల్గిన సంవత్సరం. వర్షాలు కురువనందున నేలమొత్తం నల్లటి ఇసుక వలే దుమ్ము లేచిపోయింది. ఈ పరిస్థితి 9 నెలల వరకు కొనసాగింది. హజామ్ బిన్ హష్షామ్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఇలా తెలిపారు: హిజ్రి 18వ సంవత్సరంలో ప్రజలు హజ్ పూర్తి చేసుకొని తిరిగి వచ్చిన తరువాత తీవ్ర ఇబ్బందులకు గురైనారు. దేశమంతయు ఎండిపోయినట్లుగా తలపించసాగింది. జంతువులు మృతి చెందసాగాయి. ప్రజలు కూడ ఆకలి దప్పికలతో ఆలమటించసాగారు. చివరికి ప్రజలు కుళ్ళిపోయిన ఎముకలను పిండిగా చేసుకొని మంచినీటిలో కలుపుకొని త్రాగేవారు. ఎలుకలు, పందికొక్కుల రంధ్రాలను త్రవ్వి అందులో ఉన్న వాటిని బయటికి తీసేవారు. హజ్రత్ ఇబ్నే ఉమర్ ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి ఆముర్రిమాద్ సంవత్సరం హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజికు ఒక లేఖ వ్రాసారు:

అపార దయామయుడు, అడుగనిదే ఇచ్చువాడు, పరమ కారుణ్య మూర్తి అల్లాహ్ నామముతో. దేవుని దాసుడైన ఉమర్ అమీరుల్ మోమినీన్ ఆస్ బిన్ ఆస్‌కు వ్రాస్తున్న లేఖ ఇది. మీకు శుభములు కల్గునుగాకా!. ఆ తరువాత నావద్ద ఉన్న ప్రజలు మరియు నేను మరణించడాన్ని నీవు చూడాలనుకుంటున్నావా?. అదే విధముగా నీవు మరియు నీ వద్ద ఉన్నటు వంటి ప్రజలు ప్రాణాలతో ఉండాలని భావిస్తున్నావా?. ఈ విపత్కర సమయంలో మాకు సహాయం చేయువారు ఎవరైన ఉన్నారా?. ఆ తరువాత వారు రజి మూడుసార్లు మాకు సహాయం చేయండి, మాకు సహాయం చేయండి, మాకు సహాయం చేయండి అని వ్రాసారు.

ఆ లేఖకు సమాధానముగా హజ్రత్ అమర్ బిన్ ఆస్ ఇలా వ్రాసారు:

అపార దయామయుడు, అడుగనిదే ఇచ్చువాడు, పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ నామముతో. అల్లాహ్ అతడు గాకుండా మరెవరు ఆరాధనకు అర్హుడు కాడు, అతని దాసునివైపు వ్రాయునదేమనగా, మీకు సహాయం చేకూరును. కొంత సమయం ఎదురు చూడగలరు. నేను మీ కొరకు ఒంటెల బృంధాన్ని పంపుచున్నాను. ఆ బృందపు మొదటి ఒంటె మీ వద్ద ఉన్నచో దాని చివరి ఒంటె నా వద్ద ఉండును. అనగా చాలా ఎక్కువ సంఖ్యలో ఒంటెలపై ధాన్యమును పంపిస్తున్నారని అర్థం. చాలా పెద్ద వరుసకట్టిన ఒంటెలు.

అదే విధముగా ఈజిప్ట్‌కు చెందిన గవర్నర్ హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి కూడ 1000 ఒంటెలపై ధాన్యమును, చిరు ధాన్యాలను పంపించారు. వాటితో పాటు నెయ్యి మరియు దుస్తువులను అధనముగా పంపించారు. ఈరాక్‌కు చెందిన గవర్నర్ హజ్రత్ సఅద్ రజి 3000ల ఒంటెలపై ధాన్యమును, చిరు ధాన్యాలను పంపించారు, వాటితో పాటు దుస్తువులను కూడ పంపించారు. అదే విధముగా సిరియా గవర్నర్ అయిన హజ్రత్ అమీర్ ముఆవియా 2000ల ఒంటెలపై ధాన్యమును, చిరు ధాన్యాలను పంపించారు. వాటితో పాటు దుస్తువులను కూడ పంపించారు. మొదటి బృందపు ధాన్యము వచ్చినప్పుడు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి తో ఇలా అన్నారు: మీరు వెళ్ళి ఆ బృందాన్ని ముందుగా గ్రామాల వైపు మళ్ళించండి అని ఆదేశించారు. అనగా ముందుగా గ్రామీణా ప్రాంతాల వైపు తీసుకవెళ్ళి అక్కడి ప్రజలలో ఆ ధాన్యమును పంచిపెట్టుము అని ఆదేశించారు. దేవుని ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యం తరువాత ఇంతకన్న గొప్ప వస్తువులు మరేమి మీకు లభించలేదు. ఆ ధాన్యపు బస్తాలతో పైజామాలు కుట్టండి, వాటిని ప్రజలు ధరిస్తారు. వారి కొరకు ఒంటెలను కోయండి. వారు ఆ మాంసంను ఆరగిస్తారు, దాని క్రొవ్వును తీసుకొని ఇంటికి వెళ్ళిపోతారు. వర్షాలు కురిసే వరకు మేము ఎదురుస్తుంటాము అని ప్రజలు విన్నవించుకోవచ్చును. కాని నీవు ప్రజల మాటలను పట్టించుకోవద్దు. వారు రొట్టెలు చేసుకోవడానికి పిండిని తీసుకోనివ్వు. ఒకవేళ వారు దాచుకోదలచినచో అల్లాహ్ తాలా వారికి సుభిక్షతను అనుగ్రహించు వరకు దాచుకోనివ్వుము. అనగా వారు తినదలుచుకున్నచో పర్వాలేదు, లేకా దాచుకున్నచో అది వారి ఇష్టం. హజ్రత్ ఉమర్ రజి వంటలు వండిచేవారు. ఆపై చాటింపు వేయించేవారు. ఎవరైన భోజనం చేయదలుచుకున్నచో వారు భోజన సమయానికి మా వద్దకు చేరుకోండి. ఎవరైతే తన కోసం, తన కుంటుంబ సభ్యుల కోసం భోజనాన్ని తమ ఇంటికే తీసుకవెళ్ళాలని భావించునో వారు కూడ భోజన సమయానికి రావచ్చును. హజ్రత్ ఉమర్‌రజి మాంసం షోరువాలో రొట్టె ముక్కలను వేసి నానబెట్టి ప్రజలకు వడ్డించేవారు. దానికి తోడుగా జైతున్ కూరను వండించేవారు. వేడి వేడిగా అప్పుడే పొయ్యిపై నుండి క్రిందికి దించేవారు. ఒంటెలను కూడ కోసి వండించేవారు. హజ్రత్ ఉమర్ రజి ప్రజలతో కలసి కూర్చొని సాధారణ ప్రజలు తిన్నట్లుగానే తినేవారు.

అబ్దుల్లాహ్ బిన్ జైద్ బిన్ అస్లం తన తాతా గారైన అస్లంను ఆధారము చేసుకొని ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి నిరంతరం ఉపవాసాలు పాటించే

వారు. ఆముర్రిమాద్ సంవత్సరంలో సాయంత్రం వేళ హజ్రత్ ఉమర్ రజికొరకు ఆలీవ్ నూనేతో కాల్చిన రొట్టెలను, మాంసంను భోజనముగా వడ్డించేవారు. ఒకరోజు ఒక ఒంటెను కోసి ప్రజలకు వడ్డించడం జరిగింది. హజ్రత్ ఉమర్ రజి కోసం వారు చాలా మంచి మాంసంను అనగా, ఒంటె వీపు భాగపు మాంసంను మరియు కాలేయాలను వండించి వడ్డించారు. హజ్రత్ ఉమర్ రజి ఈ మాంసం ఎక్కడిది? అని వారిని అడిగి తెలుసుకున్నారు. అందుకు వారు ఓ అమీరుల్ మోమినీన్ ! ఈ రోజు కోసిన ఒంటె మాంసం ఇది అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఎంతటి విచారకరం! ఎంతటి విచారకరం! ఒకవేళ ఆ ఒంటె యొక్క మంచి మాంసంను నేను భుజించి, సాధారణ మాంసంను ప్రజలకు వడ్డించినచో నేను చాలా చెడ్డ పర్యవేక్షకుడిని అవుతాను. కావున నా ముందు నుండి ఈ పళ్ళెమును తీసుక వెళ్ళండి. సాధారణ కూరను తీసుకరండి అని ఆదేశించారు. అందుకు అక్కడి సేవకులు వారి కోసం రొట్టెలను, మరియు ఆలీవ్ నూనేను తీసుకవచ్చారు. వారు స్వయముగా తమ చేతులతో రొట్టెలను ముక్కలు ముక్కలుగా చేసి నూనేలో వేసి మొత్తగా చేసారు. ఆపై తమ సేవకున్ని పిలిచి ఓ యర్ఫాఅ! నీకు మంచి జరుగును గాకా!. ఈ పళ్ళెమును తీసుకొని సిమక్ ప్రాంతంలో ఉన్నటు వంటి ఫలాన వారికి ఇచ్చిరమ్ము అని ఆదేశించారు. సిమక్ కూడ మదీనాకు సమీపంలో ఉన్నటు వంటి ఖర్జూరపు తోటల ప్రాంతం. ఆ తోటలకు హజ్రత్ ఉమర్ రజి యజమాని. వారు ఆ తోటలను దైవ మార్గంలో అంకితం చేశారు. హజ్రత్ ఉమర్ రజి మరల ఇలా తెలిపారు: మూడు రోజులగా నేను వారికి ఏమి పంపించలేదు. బహుశా వారు ఆకలితో ఉండవచ్చును. కావున దీనిని తీసుకవెళ్ళి వారికి ఇచ్చిరమ్ము అని ఆదేశించారు.

హజ్రత్ ఇబ్నే ఉమర్ ఇలా ఉల్లేఖించారు: కరువు కాటకాలలో హజ్రత్ ఉమర్ రజి ఒక పనిని చేయసాగారు. గతంలో వారు అలాంటి పనిని ఎన్నడు చేయలేదు. అదేమనగా, వారు ఇషా నమాజ్ చదువుకొని వారి ఇంటికి వెళ్ళేవారు. ఆ తరువాత రాత్రి ఆఖరి ఘడియల వరకు నవాఫిల్ నమాజ్‌లు చదువేవారు. ఆ తరువాత వారు బయటికి వచ్చేవారు. మదీనాలో గస్తి నిర్వహించే వారు. ఒకరోజు సహ్‌రి సమయంలో వారు ఇలా దుఆ చేయుచుండగా నేను విన్నాను. అల్లాహుమ్మా లా తజ్అల్ హలాక ఉమ్మతి ముహమ్మదిన్ అలా యదైయ్య అనగా ఓ అల్లాహ్! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజంను నీవు నా చేతుల మీదుగా నాశనం కాకుండా చూడుము.

ముహమ్మద్ బిన్ యహ్‌యా బిన్ హబ్బాన్ ఇలా ఉల్లేఖించారు: కరువు కాటకాల సమయంలో హజ్రత్ ఉమర్ రజి వద్దకు నెయ్యిలో నానబెట్టిన రొట్టెలను తీసుకురావడం జరిగింది. అప్పుడు వారు ఒక గ్రామీణుడిని దగ్గరికి పిలుచుకొని, అతనిని తోడుగా కూర్చొపెట్టుకొని ఇద్దరు కలిసి భుజించారు. అతడు త్వరత్వరగా పళ్ళెము అంచున ఉన్నటు వంటి నెయ్యిని తీసుకొని తినసాగెను. అందుకు హజ్రత్ ఉమర్ రజి నీవు జీవితంలో ఎన్నడు నెయ్యిని తిననట్టుగా చాలా త్వరత్వరగా తింటున్నావు కదా! అని అన్నారు. అందుకు అతడు మీరు చెప్పినది నిజమే. చాలా రోజులుగా నాకు తినడానికి నెయ్యిగాని, ఆలీవ్ నూనేగాని దొరకలేదు. ఇలా ఒకరు తినడాన్ని కూడ నేను చూడలేదు అని సమాధానం ఇచ్చారు. అతడి సమాధానం విన్న తరువాత హజ్రత్ ఉమర్ రజి కరువు కాటకాలు దూరమై, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేవరకు మాంసం గాని, నెయ్యిని గాని తినకూడదని ప్రతిజ్ఞ చేశారు.

ఇబ్నే తావూస్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఇలా తెలిపారు: కరువు కాటకాలు దూరం అయ్యేవరకు హజ్రత్ ఉమర్ రజి మాంసంను గాని, నెయ్యిని గాని తినలేదు. నెయ్యితో గాకుండా నూనేతో భోజనం చేయడం వలన వారి కడుపులో గడబిడ మొదలయ్యేది. వారు తమ పొట్టను ఉద్దేశిస్తూ ఇలా అనేవారు: నీవు ఎంత గడబిడ చేసిన కూడ ప్రజలు కరువు కాటకాల నుండి దూరమై, వారికి ఇష్టమైన వంటకాలను ఆరగించే అంత వరకు నీకు ప్రతి రోజు ఈ వంటకాలే లభిస్తాయి.

ఇయ్యాజ్ బిన్ ఖలీఫా ఇలా తెలిపారు: కరువు ఏర్పడిన కాలంలో హజ్రత్ ఉమర్ రజి నల్లబడి పోవడాన్ని నేను చూశాను. నిజానికి వారు జన్మత: తెలుపు రంగులో ఉండేవారు. అలా ఎలా జరిగిందని మేము ప్రశ్నించగా, కథకుడు ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి అరబ్ వంశస్తులు. వారు పాలను, నెయ్యిని అధికముగా ఉపయోగించేవారు. కాని కరువు కాటకాలు రావడం వలన మరల ప్రజలకు మంచి రోజులు వచ్చేవరకు వారు ఈ పదార్థాలను తమపై నిషేధించుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి నూనేతో వండిన వంటకాలు తినడం ప్రారంభించారు. ఫలితముగా వారి రంగు మారిపోయింది. పైగా వారు ఉపవాస దీక్షలు కొనసాగించినందున ఇంకా వారు రంగు మారిపోయారు.

ఉసామా బిన్ జైద్ బిన్ అస్లం తమ తాతాగారిని ఆధారం చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు: ఒకవేళ అల్లాహ్ తాలా ఈ కరువు కాటకాలను దూరం చేయనిచో హజ్రత్ ఉమర్ ముసల్మానులను గూర్చి చింతిస్తూ చింతిస్తూ మృతిచెందేవారని మేము మాట్లాడుకునేవారము.

జైద్ బిన్ అస్లం తన తండ్రిని ఆధారం చేసుకొని ఈ విధముగా తెలిపారు: కరువు కాటకాలు కొనసాగుచున్న తరుణంలో అరబ్ దేశ ప్రజలందరు మదీనాకు వలస వచ్చారు. హజ్రత్ ఉమర్ రజి వారికి నివాస మరియు భోజన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మదీనాకు నలువైపుల హజ్రత్ ఉమర్ రజి అనుచరులకు విధులు అప్పగించారు. వారందరు సాయంత్రం వేళ ఏకమై ఆ రోజు జరిగిన అనుక్షణపు సమాచారాన్ని అందించేవారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన విషయాలను, సంఘటణలను సాయంత్రం వేళ హజ్రత్ ఉమర్ రజి ముందు ప్రస్తావించే వారు. మదీనాకు నలువైపుల పలు గ్రామాలకు చెందిన ప్రజలు వచ్చి బస చేయసాగారు. ఒకరోజు రాత్రివేళ భోజనం ముగిసిన తరువాత, తమతో కలసి అక్కడ భోజనం చేసిన వారందరిని లెక్కించమని హజ్రత్ ఉమర్ రజి ఆదేశించారు. కావున వారిని లెక్కించగా వారందరు 7000ల మంది అని తేలిపోయింది. ఆ తరువాత భోజనానికి రాని వారు, అనారోగ్యముతో బాధపడుతున్న వారు, పిల్లలు మొ॥ వారిని కూడ లెక్కించమని ఆదేశించగా, వారిని కూడ లెక్కించడం జరిగింది. వారందరు కలసి 40వేల మంది అని తేలిపోయింది. కొన్ని రోజుల తరువాత ఈ సంఖ్య ఇంకా పెరిపోయింది. మరల లెక్కించగా భోజన శాలలో భోజనం చేయువారి సంఖ్య 10వేలని, గుడారాలలో ఉండి భోజనం చేయువారి సంఖ్య 50 వేలని తేలిపోయింది. ఇలా ఈ పరంపర అల్లాహ్ తాలా వర్షాలు కురిపించే వరకు కొనసాగింది. వర్షాలు విస్తారముగా పడడంతో హజ్రత్ ఉమర్ రజి తమ పర్యవేక్షకులందరికి ప్రజలందరు వారి వారి ప్రాంతాలకు సురక్షితముగా చేరుకోనుటకు వాహనాలను ఏర్పాట్లు చేయమని, ప్రయాణంలో మరియు ముందు జాగ్రత కొరకు కొంత ధాన్యమును కూడ వారికి ఇచ్చి సాగనంపమని ఆదేశించారు. కథకుడు మరల ఇలా తెలిపారు: పరిస్థితులు చక్కబడిన తరువాత అట్టి ప్రజలను సాగనంపుటకు హజ్రత్ ఉమర్ రజి స్వయముగా వచ్చారు.

(సేకరణ: అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 165-169, జికర్ హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్, ప్రచురణ దారుల్ అహయా అత్తరాసుల్ అరబి, బెహ్‌రూత్ 1996) (లుఘతుల్ హదీస్ సంపుటి 1, పుట 234, సరీద్ పద భావం. నుఉమాని కుతుబ్ ఖానా లాహౌర్ 2005) (ఫతహుల్ బారి షరహ సహి బుఖారి సంపుటి 5, పుట 460,461, హదీస్ 2764, దారుల్ రియాన్ లిత్తరాసి అల్ ఖాహిరతు 1986).

చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రజలు ఆకలి దప్పికలతో అలమటిస్తూ మదీనాకు చేరుకునేవారు. అక్కడ వారందరికి భోజన ఏర్పాట్లు చేయబడేవి. పరిస్థితులు చక్కబడిన తరువాత, వర్షాలు విస్తారముగా కురిసిన తరువాత, వ్యవసాయానికి అనుకూల పరిస్థితులు ఏర్పడిన తరువాత హజ్రత్ ఉమర్ రజి ఇక మీరు వెళ్ళండి, కష్టపడండి, మీ వ్యవసాయంను మీరు చేసుకోండి అని అందరిని సాగనంపారు.

తబ్రీకి చెందిన చారిత్రక పుస్తకంలో కరువు ముగిసిపోవు విషయంను గూర్చి ఈ విధముగా ఉన్నది. ఒక వ్యక్తి ఒక కలనుచూసాడు. ఆ కల ప్రకారం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ వైపు శ్రద్ధను కనబర్చారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి ప్రజలను వర్షాలు కురవడం కోసం ప్రత్యేకముగా చదువే నమాజ్‌ను చదవడం కోసం పిలిపించారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు: కష్టం చివరి దశకు చేరుకున్నది. ఇన్షా అల్లాహ్ ఇకపై అది

దూరమవుతుంది. వారు ఇతర నగరాలలో ఉన్నటు వంటి గవర్నర్లకు కూడ మరియు మదీనా, మదీనా చుట్టు ఉన్న అధికారులకు లేఖలు వ్రాస్తూ, అందులో కరువు తీవ్రరూపంను దాల్చుతున్నది. కావున మీరు దేవుని దాసులందరితో కలసి వర్షాలు కురవడం కోసం ప్రత్యేకముగా చదువే నమాజ్‌ను చదవండి అని ఆదేశించారు. హజ్రత్ ఉమర్ రజి వర్షాలు కురవడం కోసం ప్రత్యేకముగా చదువే నమాజ్‌ను చదవడం కోసం ప్రజలను మైదానాలలో ఏకం చేశారు. హజ్రత్ అబ్బాస్ రజిను తీసుకొని వచ్చారు. సంక్షిప్తముగా ప్రసంగించారు. నమాజ్ చదువించారు. మోకాళ్ళపై కూర్చొని దుఆలు చేశారు. అల్లాహుమ్మ ఇయ్యాకనఅబుదూ వ ఇయ్యాక నస్తయీన్ అల్లాహుమ్మ అఘ్ఫిర్‌లనా వర్ హమ్‌నా వ అర్జ అన్నా అనగా ఓ అల్లాహ్! మేము కేవలం నిన్నే ఆరాధిస్తాము, నీ సహాయాన్నే కోరుతాము. ఓ అల్లాహ్! మమ్ములను క్షమించుము, మమ్ములను కరుణించుము, మాపట్ల ప్రీతిని కురిపించుము. ఆ తరువాత వారు తిరిగి తమ తమ ఇళ్ళకు వెళ్ళిపోయారు. ఇంకా వారు ఇళ్ళలోకి చేరుకోక ముందే మైదానాలన్ని వర్షపు నీరుతో చెరువులా నిండిపోయాయి. (తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 508-509, 18వ సం॥ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1987)

మరొక కథనము ప్రకారం హజ్రత్ ఉమర్ రజి దుఆ చేస్తూ ఇలా అన్నారు: ఓ అల్లాహ్! నీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఒకసారి కరువు ఏర్పడినప్పుడు మేము నీ ప్రవక్త కొరకు వర్షం కురిపించమని దుఆలు చేసేవారము. అప్పుడు నీవు మాపై వర్షాన్ని కురిపించేవాడివి. ఈ రోజు మేము నీతో నీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాను చూపుతూ దుఆలు చేస్తున్నాము. కావున నీవు ఈ కరువు కాటకాలను మా నుండి దూరం చేయుము, మాపై వర్షాన్ని కురిపించుము. ఆ దుఆ తరువాత ప్రజలు ఆయా మైదానాల నుండి వెళ్ళక ముందే వర్షం కురువడం ప్రారంభమైనది.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 4, పుట 21, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1990)

మస్జిదే నబ్వీలో చాపలను పరుస్తూ నమాజ్‌లు చదువు పరంపర ఎప్పటి నుండి ప్రారంభమైనదని అబ్దుల్లాహ్ బిన్ ఇబ్రాహీంను అడిగి తెలుసుకోగా వారు ఇలా తెలిపారు: ప్రారంభ కాలంలో ప్రజలు సాధారణముగానే మస్జిద్‌లో నమాజ్‌లు చదువేవారు. నేల మట్టితో ఉండేది. లేదా నేలను చదును చేసి గట్టిగా చేసేవారు. నమాజ్ చేస్తున్నప్పుడు మట్టి నోసలుకు అంటుకునేది. ఈ ఆంశంను గూర్చి అబ్దుల్లాహ్ బిన్ ఇబ్రాహీం ఇలా ఉల్లేఖించారు. మస్జిదేనబ్వీలో అందరి కంటే ముందుగా హజ్రత్ ఉమర్ రజి కాలంలో వరుసగా చాపలను పర్చడం ప్రారంభించారు. ప్రారంభ కాలంలో ప్రజలు సజ్దా నుండి పైకి లేవగానే తమ చేతులను దులుపుకునేవారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి చాపలను వరుస క్రమంలో పర్చాలని ఆదేశించారు. వాటిని అఖీఖ్ నుండి తీసుకవచ్చి మస్జిదేనబ్వీలో పరిచారు. అఖీఖ్ కూడ మదీనాకు నైరుతి దిశలో ప్రారంభమై వాయువ్య దిశ్యకు సుమారు 150 కిలో మీటర్ల దూరం వరకు వ్యాపించి ఉన్నటు వంటి లోతట్టు ప్రాంతం. దానినే అన్నిటి కంటే అతి పెద్ద లోతట్టు ప్రాంతముగా చెప్పుకుంటారు. (ఇజాలతుల్ ఖఫా అన్ ఖిలాఫతుల్ ఖులఫాఅ ముతర్జిమ్ షా వలి ఉల్లాహ్. సంపుటి 3, పుట 236, మనాఖిబ్ ఫారుఖ్ అజమ్, ప్రచురణ ఖదీమి కుతుబ్ ఖానా కరాచి) ( సీరతున్నబవి, పుట 168, దారుల్ ఇస్లాం అర్రియాజ్ 1424)

హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో అనగా హిజ్రి 17వ సంవత్సరంలో మస్జిదే నబ్వీ విస్తీర్ణాన్ని పెంచడం జరిగింది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మస్జిద్ పచ్చి ఇటుకలతో నిర్మించారు. పై కప్పును ఖర్జూరపు ఆకులు మరియు కొమ్మలతో కప్పివేశారు. ఖర్జూరపు మొండపు భాగాలను స్థంబాలుగా వాడారు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తాలా అన్‌హు ఆ మస్జిద్‌ను ఆ స్థితిలోనే ఉంచారు. అందులో ఎలాంటి మార్పులు చేర్పులు చేయలేదు. కాని హజ్రత్ ఉమర్ రజి పునర్నిర్మాణం చేయడంతో పాటు విస్తరింపజేశారు. కాని రూపురేఖలు, నిర్మాణ శైలిని అదే విధముగా ఉంచారు. అందులో ఎలాంటి మార్పులు చేయలేదు. వారు ఆ మస్జిద్‌ను మరల పూర్వపు నిర్మాణశైలిలోనే నిర్మించారు. కప్పును కూడ పూర్వము వలే ఖర్జూరపు కొమ్మలు, ఆకులతోనే కప్పించారు. వారు స్థంబాలను మాత్రం కర్రతో చేయించి, నిలబెట్టించారు. హజ్రత్ ఉమర్ రజి హిజ్రి 17వ సంవత్సరంలో మస్జిద్ నిర్మాణంను పూర్తి చేయించారు. ఈ నూతన విస్తరణ తరువాత మస్జిద్ వైశాల్యం 100×100 గజాల నుండి అనగా 50×50 మీటర్ల నుండి ఏకముగా 140×120 గజాలు అనగా 70×60 మీటర్ల వైశాల్యంలో నిర్మించడం జరిగింది. ఈ కథనము ద్వారా తెలియునదేమనగా, హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఖిలాఫత్ కాలంలో కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో నిర్మించిన విధముగానే మస్జిద్‌యే నబ్వీ ఉన్నది. కాని హజ్రత్ ఉమర్ రజి తమ కాలంలో పునర్నిర్మాణం చేస్తూ అందులో చాలావరకు విస్తరణ చేపట్టారు.

అబూ సయీద్ ఖుద్రీ ఇలా ఉల్లేఖించారు: మస్జిదే నబ్వీని పునర్నిర్మాణం చేయాలని , ప్రజలను వర్షంలో తడవకుండా చూసుకోవాలని ఆదేశించారు. అదే విధముగా ఎర్రని మరియు తెలుపు రంగులు వేయకూడదని, ఎందుకనగా ఈ రెండు రంగులే మనషులను సమస్యలోకి నెట్టివేస్తాయని హెచ్చరించారు. హజ్రత్ ఉమర్ రజి చాలా పొదుపుగా ఖర్చు చేసేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఏ విధముగానైతే మస్జిదే నబ్వీ నిర్మించబడిందో ఆ శైలిలోనే నిర్మాణంను చేపట్టారు. మస్జిద్‌ను విస్తరిస్తున్న తరుణంలో మస్జిద్‌కు ఉత్తర, దక్షణ భాగంలో మరియు పడమర భాగంలో ఉన్నటు వంటి ఇళ్ళను కొనుగోలు చేసి, వాటిని తొలిగించారు. ఇందుకు కొందరు వ్యక్తులు సంతోషంగా, ఉత్సాహంతో ముందుకు వచ్చి తమ ఇళ్ళను సమర్పించగా, మరి కొందరు వ్యక్తులతో బేరసారాలు చేయవలసి వచ్చింది. అలా కొంత స్థలాన్ని కొనుగోలు చేసి మస్జిద్ విస్తరణ పనులను వారు రజి చేపట్టారు.

(జుస్తజూయే మదీనా, అబ్దుల్ హమీద్ ఖారి, పుట 459, ఓరియంటల్ పబ్లికేషన్స్ లాహోర్ 2007).

హజ్రత్ ఉమర్ రజి కాలంలోనే మొట్టమొదటి సారిగా జనాభా లెక్కల కార్యక్రమమును ప్రారంభించడం జరిగింది. వారు రజి లేక్కలు వేయించి అందుకు అనుగుణముగా ప్రజల ఆకలిని తీర్చడం కోసం రేషన్ పంపిణి వ్యవస్థను ప్రారంభించారు. ఈ ఆంశంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఈ విధముగా వ్రాసారు: ఇస్లామీయ ప్రభుత్వ విధివిధానాలు ఏ విధముగా ఉండేవి?. ఎలాంటి మార్పులు చేర్పులు చేశారు?. నిర్వాహణ పరంగా ఏ ఏ నూతన విధానాలను కనుగొన్నారు? అనే ఆంశాలను ప్రస్తావించుచుతూ ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తరువాత తలపెట్టిన మొదటి కార్యక్రమమేమనగా, భూములు ఉన్నవారిని భూములు లేని వారి సోదరులుగా బాంధవ్యాన్ని ఏర్పర్చినారు. అన్సార్‌ల వద్ద భూములు ఉన్నాయి. ముహాజిర్ల వద్ద భూములు లేకుండెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్ మరియు ముహాజిర్ల మధ్య సోదర బాంధవ్యమును నెలకొలిపారు. భూమి ఉన్న ఒక్కొక్క వ్యక్తితో భూమి లేని ఒక్కొక్క వ్యక్తిని తోడుగా చేశారు. అందుకు కొందరు ఎంతగా ఈ విషయంలో మునిగిపోయారనగా, కేవలం వారి భూములు ఆస్తులనే కాకుండా ఎవరికైతే ఇద్దరు, ముగ్గురు భార్యలు ఉన్నారో వారు బార్యలు లేని తమ సోదరుల కోసం ఆ సోదరులు నచ్చిన భార్యకు విడాకులు ఇచ్చి, ఆయా సోదరులతో వివాహం జరిపించుటకు కూడ సిద్ధమైపోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకోగానే చేపట్టిన మొదటి సమానత్వ సామరస్యతల కార్యక్రమము ఇది. ఎందుకనగా ఇస్లామీయ ప్రభుత్వానికి పునాదులు మదీనాలో పడ్డాయి. ఆ కాలంలో సంపదలు అధికముగా లేకుండెను. అందుకే ప్రతి ఒక్కరికి తినడానికి కొంత లభించినచో సరిపోతుందనే దృక్పథంతో ధనవంతులను, పేదవారిని అంతగా కలిసిపోవునట్లుగా చేశారు. అదే విధముగా ఒక యుద్ధంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధానమునే అనుసరించారు. మొత్తానికి అక్కడి పరిస్థితులను మార్చివేశారు. ఒక యుద్ధంలో కొందరికి కడుపు నిండా తినడానికి కూడ భోజనం ఉండేది కాదని, కాని మరి కొందరి వద్ద చాలా ఎక్కువగా ఆహార సామాగ్రి ఉన్నదనే విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వస్లలంకు తెలిసింది. ఆ పరిస్థితులను చూసిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి

వసల్లం సైనికుల వద్ద ఉన్నటు వంటి ఆహార సామాగ్రినంతయు తీసుకరమ్మని ఆదేశించారు. అలా తీసుకవచ్చిన సామాగ్రిని ఒకచోట ఏకం చేసి , అందరికి సమానంగా పంచిపెట్టారు. మొత్తానికి ఇక్కడ కూడ పై విధానాన్నే అనుసరించారు. అనగా అందరికి ముందుగా తినడానికి  కొంత ఆహారం కావాలి. ఉన్నవారందరు వేరు వేరుగానే తినేవారు. కాని అలాగే కొనసాగినచో ఆపద ఎదురవుచుండెను. కొందరు ఆకలితో ఉండసాగారు. అందుకే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరిని ఏకం చేసి, ఇకపై మీరు వేరు వేరుగా భుజించకండి, ఇకపై అందరికి సమానంగా భోజనం లభిస్తుందని తెలిపారు. ఇది సమయం, సందర్భానికి అనుకూలముగా తీసుకున్న నిర్ణయం. సోషలిజం లేదా కమ్యూనిజం అంటూ ఎలాంటి విధానాలను ప్రారంభించలేదు. మొత్తానికి అనుచరులు ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆ ఆదేశంను మేము ఎంతటి నిబద్ధతతో పాటించమనగా మా వద్ద ఒక్క ఖర్జూర పండు ఉన్నా కూడ మేము దానిని ఎవరికి తెలియకుండా తినడాన్ని మోసంగా భావించేవారము.  మా వద్ద ఉన్న ఆ ఒక్క ఖర్జూర పండును కూడ స్టోర్‌లో జమా చేయనంత వరకు మాకు మనశ్శాంతి కల్గేది కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపించిన రెండవ ఆదర్శ విధానం ఇది. పరిస్థితులు సద్దుమణిగే వరకు ఈ విధానమే కొనసాగింది. హుజూర్ (స) ఈ ఆదర్శమునే ప్రదర్శించారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో సంపదలు కూడ వచ్చాయి. ముసల్మానుల కొరకు అల్లాహ్ తాలా ఖజనాలను తెరిచాడు. కాని ఇందుకు తగిన సంపూర్ణమైన వ్యవస్థ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రారంభించాలని అల్లాహ్ తాలా భావించాడు.  తద్వారా ప్రజలు ఇది కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేకతయే అని అనకుండా చూశాడు. మరొక వ్యక్తి అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేయలేడు అనే భావనలు రాకూడదని తలచాడు. కాని సంపదలు వస్తున్న తరుణంలో కూడ పాత విధానాలనే అమలు చేయసాగారు. ఎందుకనగా ఆ తరువాత కూడ ఆ వ్యవస్థను కొనసాగించాలని అల్లాహ్ తాలా ఆదేశించాడు. దానిని ఎలా జారి చేయాలి? అనే విషయమును గూర్చి వారు ఇలా తెలిపారు: ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా మొదట ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఒక ఆదర్శాన్ని స్థాపించారు. అటు మదీనా చేరుకోవడంతోనే అన్సార్‌లు ముహాజిర్ల ముందు తమ సంపదను దారపోశారు. కాని ముహాజిర్లు మాత్రం మేము ఆ భూములను ఉచితముగా తీసుకోము. మేము ఆ భూములపై కౌలు దారులగా వ్యవసాయం చేసుకుంటాము వచ్చిన రాబడిలో మీ వాటను మీకు ఇస్తాము అని సమాధానం ఇచ్చారు. కాని ఇది ముహాజిర్లు స్వయముగా తమ వైపు నుండి ప్రవేశపెట్టిన ప్రస్తావన. అన్సార్‌లు తమ భూములను వారికి అప్పగించడానికి క్షణం కూడ ఆలోచించలేదు. ఇది ఎలాంటి విషయమనగా, ప్రభుత్వం రేషన్‌ను పంచి పెట్టుచుండగా తీసుకోవడానికి ఎవరు రానట్లుగా ఉన్నది. దాని వలన ప్రభుత్వంపై ఎలాంటి ఆరోపణలు ఉండవు. ప్రభుత్వం రేషన్‌ను పంచిపెట్టుటకు సిద్ధముగా ఉన్నది. కాని తీసుకోవడం, తీసుకోకపోవడం ప్రజల అభిష్టము అని మాత్రమే అనుకుంటారు. ఆ విధముగానే అన్సార్‌లు తమకు ఉన్నవాటిని ముహాజిర్ల ముందు దారపోశారు. ముహాజిర్లు తీసుకోకపోవడం వారి గొప్పతనం. మొత్తానికి ఆచరణాత్మకముగానే ఈ కార్యక్రమమును ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవిత కాలంలోనే ప్రారంభించి చూపారు. ఎంతగా ఆచరింపజేశారనగా, చివరికి బెహ్‌రైన్ చక్రవర్తి ఇస్లాంను స్వీకరించినప్పుడు వారికి కూడ ఈ ఆదేశాన్ని జారి చేశారు: అనగా మీ రాజ్యంలో భూములు లేని ప్రజలకు మీరు 4 దిర్హములను, దుస్తువులను అందించుము. తద్వారా వారు తమ శరీరాన్ని కప్పుకుంటూ ఆకలిని తీర్చుకుంటారు. ఆ తరువాత ముసల్మానులకు సంపదలు చేకూరడం మొదలైంది. ముసల్మానులు సంఖ్యా పరంగా తక్కువగా ఉన్నారు. సంపద మాత్రం చాలా ఎక్కువగా ఉండేది. అందుకే ఒక క్రొత్త చట్టాన్ని ఆ కాలంలో అమలు చేయవలసిన అవసరం లేకుండెను. ఎందుకనగా వారి అవసరాలు తీరిపోతున్నాయి. వాస్తవానికి ఆపద ముంచుకొస్తున్న తరుణంలో కొత్త చట్టాలను రూపొందిస్తుంటారు. ఆ తరువాత అనుకూలంగా ఆ చట్టాన్ని అమలు చేయు అనుమతిని ఇస్తుంటారు. నేను చెప్పాలనుకున్న విషయం, చెప్పదల్చుకున్న విషయం ముందు ఉన్నది. ఈ మధ్యలో కొంత వివరణ కూడ జోడించడం జరిగింది. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం తరువాత ఈ వ్యవస్థ ఎలా కొనసాగింది? అనే అంశంను మీ ముందు ప్రస్తావించెదను.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ముసల్మానులు ప్రపంచపు నలుమూలకు వ్యాపించారు. ఆ కాలంలో ఇతర జాతుల వారు కూడ ఇస్లాంను స్వీకరించడం ప్రారంభించారు. అరబ్ ప్రజలు ఒక కూటమిగా, ఒకే జాతిగా ఉండేవారు. వారు పరస్పరం సమానత్వంను కొనసాగించేవారు. అనేక సుదూర ప్రాంతాలకు ఇస్లాం వ్యాపించినప్పుడు, అనేక జాతులు ఇస్లాంలో చేరినప్పుడు వారందరి కొరకు నిత్యవసర సరుకులను సమకూర్చడం చాలా కష్టతరమైనది. అప్పుడు హజ్రత్ ఉమర్  రజి ముసల్మానులందరిని లెక్కించసాగారు. ఆపై వారందరికి రేషన్ అందించు ఒక విధానంను ప్రారంభించారు. ఈ విధానం బనూ ఉమయ్య అధికారంలో ఉన్నంత కాలం వరకు కొనసాగింది.  మొట్టమొదటి సారిగా జనాభా లెక్కలు ప్రారంభించినది హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలాయే అని యురోపియన్‌లు కూడ అంగీకరిస్తారు. అంతేగాకా హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఆ జనాభా లెక్కలను ప్రజల నుండి పన్నులు సేకరించడానికి గాకుండా ప్రజలకు నిత్యవసర వస్తువులను అందించడానికి చేయించారనే విషయాన్ని కూడ అంగీకరిస్తారు. కాని ఇతర ప్రభుత్వాలు  మాత్రం ప్రజలను బలీ చేయడం కోసమే జనాభా లేక్కలు చేయిస్తుంటారు. వారితో బానిస పనులు చేయించుకోవాలని చూస్తుంటారు. కాని హజ్రత్ ఉమర్ ప్రజలను బలీ తీసుకోవడం కోసం జనాభా లెక్కలు జరిపించలేదు. కేవలం వారికి నిత్యవసర సరుకులను పంపిణి చేయడం కోసమే చేయించారు. రాజ్యంలో ఎంత మంది ప్రజలు ఉన్నారు, వారికి ఎంత సంపద సరిపోతుంది అని నిర్ధారించడానికే చేయించారు. కావున ఈ జనాభా లెక్కల తరువాత ప్రజలందరికి ఒక నిర్ణయిత ప్రామాణికం మేరకు వారికి ధాన్యమును అందించేవారు. ఇతరాత్ర అవసరాల కోసం ప్రతి కుటుంబానికి ప్రతి నెల నిర్దేశిత నగదును అందించేవారు. ఈ క్రమంలో ఎంతో జాగ్రతలు తీసుకునేవారు. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో  సిరియాను జయించడం జరిగింది. అక్కడి నుండి ఆలివ్ నూనే చాలా అధికముగా మదీనాకు చేరుకునేది. ప్రజలందరికి సరిపడునంత ఆలీవ్ నూనే చేరుకునేది. ఒకసారి వారు రజి ప్రజలతో ఇలా అన్నారు. ఈ ఆలివ్ నూనే వలన నా జీర్ణ వ్యవస్థలో పలు మార్పులు కనిపిస్తున్నాయి. హజ్రత్ ఉమర్ రజికు కూడ ఈ ఆలివ్ నూనే భాగంగా లభించేది. అందుకే వారు ప్రజలతో ఈ ఆలివ్ నూనే వలన నా జీర్ణ వ్యవస్థలో పలు మార్పులు కనిపిస్తున్నాయి, కావున మీరు నాకు అనుమతిని ఇచ్చినచో నేను బైతుల్ మాల్ నుండి ఆ నూనేకు సరిపడునంత నెయ్యిని బదులుగా తీసుకుంటాను అని విన్నవించుకున్నారు. అనగా నా వాటాకు వచ్చే ఆలివ్ నూనేకు ఎంత ఖరీదు ఉంటుందో, అంతే ఖరీదుకు సమానంగా నెయ్యిని తీసుకుంటాను అని విన్నవించుకున్నారు. అందకు కారణం తన ఆరోగ్యానికి ఆ నూనే అనుకూలించక పోవడమే. మొత్తానికి ఇస్లామీయ ప్రభుత్వంలో ప్రజల అవసరాలను తీర్చడం కోసం తీసుకున్న నిర్ణయాలలో ఇది మొదటి నిర్ణయం. ఒకవేళ ఈ వ్యవస్థ  కొనసాగినచో మరెలాంటి వ్యవస్థ యొక్క అవసరమే ఉండదు. ఎందుకనగా దేశ ప్రజలందరి అవసరాలను తీర్చు బాధ్యత ప్రభుత్వానిదే అవుతుంది. వారి అహారం, వారి మంచి నీరు, వారి  దుస్తువులు, వారి విద్య, వారి ఆరోగ్యం, వారి నివాసం కోసం గృహాలను నిర్మించడం వంటి అన్ని ప్రాథమిక అవసరాలకు ప్రభుత్వానిదే బాధ్యత అవుతుంది. ఒకవేళ ఈ అవసరాలు తీర్చుచున్నచో మరేలాంటి ప్రణాళికలు, పథకాలు, బీమాల అవసరమే ఉండదు. తమ పిల్లల కోసం కొద్దిమొత్తంలోనైన ముదుపు (దాచిన నగదు) ఉండాలనే ఉద్దేశంతోనే ప్రజలు బీమాలు చేస్తుంటారు.  లేదా వృద్ధాప్యంలో ఏ పని చేయలేనప్పుడు తమ అవసరాలకు పనికి వస్తుందనే ఉద్దేశంతో కూడ  ప్రజలు బీమా చేస్తుంటారు. కాని ఒకవేళ ప్రభుత్వమే ఈ బాధ్యతను చేపట్టినచో ప్రజలకు ఎలాంటి బీమా చేయవలసిన అవసరమే ఉ

ఒడదు. మరల హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజి ఇలా తెల్పుచున్నారు: కాని తరువాత అధికారం చేపట్టిన వారు ఈ వ్యవస్థ చక్రవర్తి అభీష్టంపైనే ఆధారపడి ఉంటుందని, అతడు కోరుకున్నచో ప్రజలకు ఇవ్వవచ్చును, లేనిచో ఇవ్వకపోవచ్చును అని వాదించడం ప్రారంభించారు. అందుకు కారణం వారికి ఇస్లాం యొక్క సరైన బోధనలు చేరకపోవడం, అర్థం కాకపోవడం. అందుకే వారు కైసర్ మరియు కిస్రాల వలే పరిపాలన చేయడం ప్రారంభించారు. ఏ విధముగానైతే ఇతర జాతులకు చెందిన చక్రవర్తులు పరిపాలించేవారో, అదే విధముగా ముసల్మానులు పరిపాలించడం మొదలు పెట్టారు.

(తఫ్సీరే కబీర్ సంపుటి 7, పుట 334-336).

ఇస్లామీయ ప్రభుత్వము ప్రతి వ్యక్తికి నిత్యవసర వస్తువులను, దుస్తువులను పంపిణి చేయు విధానంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజి మరల ఇలా తెలిపారు: ఇస్లామీయ ప్రభుత్వము ద్వారా ప్రతి వ్యక్తికి భోజనము, బట్టలు ఏర్పాటు చేయుట గురించి హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ ఇట్లన్నారు. ఇస్లామీయ ప్రభుత్వమునకు ధనము లభించినపుడు అది ప్రతి వ్యక్తి కొరకు భోజనము, బట్టలను ఏర్పాటు చేసెను. ఈ విషయము గురించి ఇట్లు కథనములు గలవు. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు హయాంలో వ్యవస్థ సంపూర్ణమైనప్పుడు ఇస్లామీయ బోధనల మేరకు ప్రతి వ్యక్తి కొరకు భోజనము, బట్టలు అందించుట ప్రభుత్వ బాధ్యతగా మారెను. కావున అది ఈ బాధ్యతను పూర్తిగా చెల్లించేది. ఇందుకు హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు జనాభా లెక్కల పద్ధతిని జారీ చేశారు. రిజిస్టర్లలో ప్రజలందరి పేర్లు నమోదు చేయబడేవి. ఇంతకుముందు చెప్పినట్లు మొట్ట మొదటిసారి జనాభా లెక్కల ప్రక్రియను హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ప్రారంభించారు, వారే రిజిస్టర్ల పద్ధతిని జారీ చేశారని ఐరోపా రచయితలు సైతం అంగీకరిస్తారు. ప్రతి వ్యక్తికి భోజనము, బట్టలు లభించాలనేదే ఈ జానాభా లెక్కల ఉద్దేశమై వుండెను. మన దేశములో ఎంత మంది వున్నారో తెలుసుకొనుట ప్రభుత్వ బాధ్యతగా అనివార్యమయ్యెను. పేదల ఆహారము, వస్త్రములను సోవియట్ రష్యా ఏర్పాటు చేసెనని నేడు అంటారు. వాస్తవానికి అందరికంటే మొదట ఇటువంటి ఆర్థిక వ్యవస్థను ఇస్లాం జారీ చేసెను. ఆచరణరూపంలో హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు కాలములో ప్రతి గ్రామము, పట్టణము, నగరములోని ప్రజల పేర్లు రిజిస్టర్‌లో నమోదు చేయబడేవి. ప్రతి వ్యక్తి పేరు, అతని భార్య, అతని పిల్లల పేర్లు, వారి సంఖ్య నమోదు చేయబడేది. ప్రతి వ్యక్తికి ఆహారమును ఎంత ప్రామాణికలో అందించాలో కూడ నిర్ణయించేవారు. తద్వారా కొంచెం తినేవారు కూడ పూట గడపవలెను, ఎక్కువ తినే వారు కూడ తమ కోరిక మేరకు తినవచ్చును.

చరిత్ర పుటలలో ఇట్లు ప్రస్తావన గలదు. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ఆరంభ కాలములో పాలు త్రాగుతున్న పిల్లలను దృష్టియందుంచుకోలేదు. తల్లులు తమ పిల్లలకు పాలు విడిపించినపుడు వారికి ప్రభుత్వము నుండి ధాన్యము మొదలగు సహాయము లభించడం ప్రారంభమయ్యేది. నేను గత ఖుత్బాలో చెప్పినట్లు ఒక రాత్రి హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ప్రజల స్థితిగతులను తెలుసుకొనుటకు గస్తి నిర్వహించారు. ఒక గుడారము నుండి ఒక పిల్లవాడు ఏడుస్తున్న చప్పుడు వచ్చెను. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు అక్కడ నిలబడిరి. కాని పిల్లవాడు నిరంతరంగా ఏడుస్తుండెను. తల్లి అతణ్ణి పడుకోబెట్టుటకు చాలా ప్రయత్నిస్తుండెను. కొంత ఆలస్యము అయిన తర్వాత హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ఆ గుడారములోకి ప్రవేశించి ఈ బాలుడు చాలా సమయము నుండి ఏడుస్తున్నాడు నువ్వు పిల్లవాడికి పాలు ఎందుకు త్రాగించడం లేదు? అని అడిగారు. ఆ స్త్రీ వారిని గుర్తు పట్టలేదు. ఎవరో సాధారణ వ్యక్తి కావచ్చునని ఇట్లనెను. పాలు త్రాగుతున్న బాలులకు ధాన్యము లభించదని ఉమర్ నిర్ణయించిన విషయము నీకు తెలియదా! మేము పేదలము. చాలా కష్టంగా పూట గడుస్తుంది. బైతుల్ మాల్ నుండి ఇతనికి ధాన్యము లభించాలని నేను అతనికి పాలు విడిపించానని, ఇక ఈ బాలుడు ఏడిస్తే ఉమర్ రజి కొరకు ఏడుస్తాడు, అతడే ఇటువంటి చట్టము జారీ చేశాడని ఖరాఖండిగా ఆమె చెప్పెను. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు తక్షణమే తిరిగి వచ్చిరి. మార్గమధ్యలో చాలా బాధతో ఇట్లనుచుండిరి. ఈ చట్టముతో ఉమర్! నువ్వు ఎంత మంది అరబ్ పిల్లలకు పాలు విడిపించి భావితరాలను బలహీనపర్చినావో! వీరిందరి వలన నీకు పాపము తగులుతుంది. ఇలా మాట్లాడుతు వారు ద్వారము తెరిచి స్టోర్‌లోకి ప్రవేశించి, ఒక పిండి బస్తా తమ వీపుపై ఎత్తుకొనిరి. నేను ఈ బస్తాను ఎత్తుకుంటానని ఒకరు విన్నవించుకోగా హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. వద్దు తప్పు నాది. కావున దీనికి బాధ్యత నేనే వహిస్తాను. ఇలా వారు ఆ పిండి బస్తా ఆ స్త్రీకి అందించారు. పుట్టిన పిల్లలకు కూడవెంటనే ధాన్యమును కేటాయించవలెనని మరుసటి రోజు ఆదేశాలు జారీ చేశారు. ఎందుకనగా పాలు త్రాగించే తల్లికి ఎక్కువ ఆహారము అవసరముంటుంది.

(ఇస్లాం కా ఇఖ్తసాది నిజాం అన్వారుల్ ఉలూమ్, సంపుటి 18, పుట 61-62).

మరల హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ ఇట్లు ఉపదేశించారు. ఇస్లాం మాత్రమే దేశ హక్కులను నెలకొల్పెను. ఇస్లాం దృష్టిలో ప్రతి వ్యక్తి ఆహారము, వస్త్రమునకు ప్రభుత్వ బాధ్యత. ఇస్లాం మాత్రమే మొట్ట మొదట ఈ సూత్రమును ప్రవేశ పెట్టెను. ఇప్పుడు ఇతర ప్రభుత్వములు సైతం దీనిని అనుసరిస్తున్నాయి. కాని పూర్తిగా అనుసరించడం లేదు. బీమాలు చేయబడుతున్నవి. పింఛన్లు ఇవ్వబడు తున్నవి. కాని యవ్వనములో, వృద్ధాప్యములో రెండింటిలోను ఆహారము, వస్త్రములకు బాధ్యత ప్రభుత్వముదే. ఈ సూత్రమును ఇస్లాం కంటే ముందు ఏ మతము ప్రవేశ పెట్టలేదు. పన్ను వసూలు చేయుటకే ప్రాపంచిక ప్రభుత్వములు జనాభా లెక్కలు సేకరిస్తారు. లేదా సైన్యములో చేర్పించుటకు అనగా అవసరమొచ్చినప్పుడు ఎంత మంది యువకులు లభిస్తారో తెలుసుకొనుకుటకు జనాభా లెక్కలు సేకరిస్తారు. కాని ఇస్లామీయ ప్రభుత్వము ద్వారా హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు కాలములో చేయించబడిన జనాభా లెక్కలు ప్రజలందరికి ఆహారము, వస్త్రములు అందించాలని చేయించబడెను. పన్ను వసూలు చేయుటకు లేదా సైన్యములో చేర్పించుటకు అనగా అవసరమొచ్చినప్పుడు ఎంత మంది యువకులు లభిస్తారో తెలుసుకొనుకుటు జనాభా లెక్కలు చేయించలేదు. ప్రతి పౌరునికి ఆహారము, వస్త్రములు లభించుటకు ఆ జనాభా లెక్కలు చేయించబడెను. నిస్సందేహంగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో కూడ ఒక సారి జనాభా లెక్కలు చేయించబడెను. కాని అప్పటికి ముస్లిములకు ప్రభుత్వము లభించలేదు. కనుక ముస్లిముల సంఖ్య తెలుసుకొనుట మాత్రమే ఆ జనాభా లెక్కల ఉద్దేశ్యమై యుండెను. ఇస్లామీయ ప్రభుత్వములో మొట్ట మొదటి సారి హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు కాలములో జనాభా లెక్కలు సేకరించబడెను. అది కూడ ప్రతి పౌరునికి ఆహారము, వస్త్రములు లభించాలని చేయించబడెను. ఇదెంతో ముఖ్యమైన విషయము దీని ద్వారా ప్రపంచములో శాంతి ఏర్పడును. వినతి పత్రములు ఇవ్వండి అవి పరిశీలించబడును అనడంతో దీనిని ప్రతి వ్యక్తి పౌరుషము భరించదు. అందుకే ఆహారము, వస్త్రముల బాధ్యత ప్రభుత్వముదేనని ఇస్లాం సూత్రమును నియమించెను. ఇది ప్రతి ధనికునికి, పేదవానికి ఇవ్వబడును. ఒకరు కోట్లకు యజమాని అయినను తర్వాత అతడు మరొకరికి ఇచ్చుకున్నను ఒకరిని తక్కువ అంచనా వేయబడెననే ఆలోచన రాకుండా ధనికులకు కూడ రేషన్ ఇవ్వబడును. (తఫ్సీరే కబీర్, సంపుటి 10, పుట 308).

ధనికులు నిష్టాపరతను అనుసరిస్తున్నచో వారు స్వయంగా ఉపయోగించుకోక తర్వాత అవసరమున్న వారికి అందించెదరు.

హజ్రత్ ఉమర్ కాలములో దేశములను రాష్ట్రములలో విభజించబడెను. పాలన సౌలభ్యము కొరకు హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు హిజ్రి 20వ సం॥లో తమ అధీనములో వున్న దేశములను ఎనిమిది రాష్ట్రములలో విభజించిరి. ఒకటి మక్కా రెండవది మదీనా మూడవది సిరియా నాలుగవది జజీరహ్ ఐదవది బస్రా ఆరవది కూఫా ఏడవది ఈజిప్టు ఎనిమిదవది పాలస్తీనా. (అల్ ఫారూఖ, షుబ్లీ నుఅమాని, సుట 185, దారుల్ ఇషాఅత్ కరాచి, 1991).

ఇలా అభిప్రాయ సేకరణ వ్యవస్థ వారి కాలములో స్థాపించబడెను. మజ్లిసె శూరా (అభిప్రాయ సేకరణ సమితి)లో ఎల్లప్పుడు రెండు వర్గములు

అనగా వలసదారులు, అన్సార్ సభ్యులు ఇందులో పాల్గొనేవారు. అన్సార్ కూడ రెండు వర్గములలో విభజించబడి వుండిరి. అనగా ఔస్, ఖజ్రజ్. ఈ రెండు కుటుంబములు మజ్లిసె శూరాలో పాల్గొనుట అనివార్యమై వుండెను. ఈ మజ్లిసె శూరాలో హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అలీరజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి, హజ్రత్ ఉబై బిన్ కాబ్ రజి, హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజి పాల్గొనేవారు. సమావేశము నిర్వహించు పద్ధతి ఇట్లుండేది. మొదట ఒక వ్యక్తి అస్సలాతు జామిఅతున్ అనగా నమాజ్ కొరకు అందరు చేరవలెనని ప్రకటన చేయబడేది. ప్రజలు ఏకమైన తర్వాత హజ్రత్ ఉమర్ రజి మస్జిద్ నబ్వీలోకి వచ్చి రెండు రకాతులు నమాజ్ చదివేవారు. నమాజ్ తర్వాత వేదికపై వచ్చి ప్రసంగించేవారు. చర్చించాల్సిన విషయములు ప్రవేశపెట్టబడేవి. వాటి గురించి చర్చలు జరిగేవి. సాధారణ, రోజువారీ విషయములలో ఈ సమావేశ తీర్మానములు సరిపోవునని భావించేవారు. కాని ఏదైనా ముఖ్యమైన విషయము ప్రవేశపెట్టబడినప్పుడు వలసదారులు, అన్సార్‌తో కలిపి బహిరంగ సమావేశము నిర్వహించబడేది. అందరి ఏకాభిప్రాయముతో తీర్పు వెలువడేది. సైన్యముల వేతనములు, కార్యాలయాల నిర్వహణ, అధికారుల నియామకము, ఇతర జాతుల వ్యాపార స్వతంత్రత, వాటిపై విధించబడే పన్ను నిర్ణయము అనగా అన్ని రకాల సమస్యలు ఈ అభిప్రాయ సేకరణ సమితిలో చర్చించిన తర్వాత నిర్ణయించేవారు. ప్రత్యేక అవసరాల సందర్భములలో అభిప్రాయ సేకరణ సమితి నిర్వహించబడేది. దీనికి తోడు మరొక సమావేశము నిర్వహించబడేది. అక్కడ రోజువారీ ఏర్పాట్లు, అవసరాల గురించి చర్చలు జరిగేవి. ఈ సమావేశము ఎల్లప్పుడు మస్జిద్ నబ్వీలో నిర్వహించబడేది. కేవలం ముహాజిర్ అనుచరులు మాత్రమే ఇందులో పాల్గొనేవారు. రాష్ట్రములు, జిల్లాల నుండి ఖిలాఫత్ ఆస్థానమునకు వచ్చే రోజు వారి వార్తలు ఈ సమావేశములో హజ్రత్ ఉమర్ రజి ప్రవేశపెట్టేవారు. చర్చించవలసిన విషయము ఏదైనా వున్నచో ఇందులో ప్రజల నుండి అభిప్రాయము తీసుకునేవారు. మజ్లిసె శూరా సభ్యులతో పాటు సాధారణ పౌరులకు సైతం నిర్వహణ విషయములలో జోక్యము కల్పించుకునే హక్కు వుండేది. రాష్ట్రముల, జిల్లాల అధికారులు అధికంగా ప్రజల కోరికతో నియమించబడేవారు. కొన్ని సార్లు పూర్తిగా ఎన్నికల పద్ధతిని అవలంభించేవారు. కూఫా, బస్రా, సిరియాలో నిర్వహణ అధికారులు నియమించబడినప్పుడు అక్కడి ప్రజలు తమ తమ ఇష్టముతో వారి దృష్టిలో అత్యంత నిజాయితీపరులైన, సమర్థవంతులైన ఒక్కొక్కరిని ఎన్నుకోవాలని ఆయా మూడు రాష్ట్రాలకు హజ్రత్ ఉమర్ ఆదేశాలు పంపించారు. (అల్ ఫారూఖ్, షబ్లీ నుఅమాని, పుట 180-182, దారుల్ ఇషాఅత్, కరాచి 1991)

నిర్వహణ అధికారుల నియామకం, వారికి ఇవ్వబడిన ఆదేశములను హజ్రత్ ఉమర్ రజి ఎలా జారీ చేసేవారో దీని గురించి చరిత్ర ద్వారా ఇట్లు తెలుస్తుంది: ముఖ్యమైన సేవల కొరకు అధికారులను శూరా ద్వారా నియమించేవారు. అందరు ఏకీభవించిన వ్యక్తిని ఎన్నుకునేవారు. కొన్ని సార్లు అత్యంత సమర్థవంతులైన వ్యక్తులను ఎంపిక చేసి పంపాలని రాష్ట్రముల లేదా జిల్లాల అధికారులకు సూచనలు పంపించేవారు. అలా ఎంపిక చేయబడిన వారినే హజ్రత్ ఉమర్ రజి నిర్వహణ అధికారులుగా నియమించేవారు. హజ్రత్ ఉమర్ రజి నిర్వహణ అధికారుల వేతనములు ఎక్కువ నిర్ణయించారు. ఇది కూడ చాలా వివేకముతో కూడిన అంశము. తద్వారా వీరు దురాశ, ప్రాపంచిక కోరిక లేకుండా సేవలందించగలరని భావించారు. హజ్రత్ ఉమర్ రజి అధికారులకు ఇట్లు ఉపదేశములు చేసేవారు. గుర్తుంచుకోండి! నేను మిమ్ములను నాయకులుగా, కఠినులుగా నియమించి పంపలేదు. ప్రజలు మిమ్ములను అనుసరించాలని నేను మిమ్ములను ఇమామ్‌గా చేసి పంపాను. ముస్లిముల హక్కులు చెల్లించండి. వారు అవమానమునకు గురయ్యే విధంగా వారిని దండించకూడదు, శిక్షించకూడదు. శిక్షలు ఇవ్వకుండా వారి హక్కులు చెల్లించుటకు కృషి చేయండి. కొందరు పీడనములలో పడుటకు ఎవరిని అనవసరంగా ప్రశంసించకూడదు. వారి కొరకు తమ ద్వారములను ఎల్లప్పుడు మూసివుంచకూడదు, తద్వారా శక్తివంతులు బలహీనులను బాధకు గురిచేయవచ్చును. తమకు తాము వారిపై ప్రాధాన్యతన్వికూడదు, ఇలా చేసినచో వారిని హింసకు గురిచేసినట్లగును. నిర్వహణ అధికారితో ఇట్లు ప్రతిజ్ఞ చేయించబడేది. అతడు టర్కీ అశ్వముపై స్వారీ చేయడు, ఖరీదైన దుస్తులు ధరించడు, జల్లెడ పట్టిన పిండి తినడు, ద్వారము వద్ద కాపలా మనిషిని నిలుపడు, అవసరమ్ము ప్రజల కొరకు తమ తలుపులను ఎల్లప్పుడు తెరిచే వుంచును. ఈ సూచనలు నిర్వహణ అధికారులందరికి ఇవ్వబడేవి, ప్రజలలో వినిపించబడేవి. నిర్వహణ అధికారుల ఆస్తి పాస్తులు, ఆదాయ మార్గములను తనిఖీ చేసేవారు. నిర్వహణ అధికారుల ఆస్తిలో అసాధారణ పెరుగుదల కనిపించినచో, దానికి సంతృప్తికర సమాధానము ఇవ్వనిచో అతనిపై చర్యలు తీసుకొని అదనపు ధనమును బైతుల్ మాల్‌లో జమ చేసేవారు. హజ్ సందర్భమున తప్పక చేరుకోవలెనని నిర్వహణ అధికారులను ఆదేశించేవారు. అక్కడ ప్రజా దర్బారు నిర్వహించబడేది. ఎవరైనా నిర్వహణ అధికారిపై ఫిర్యాదు చేసినచో వెంటనే పరిష్కారము చూపబడేది. నిర్వహణ అధికారుల వచ్చే ఫిర్యాదులను పరిశీలించుటకు ఒక కార్యవర్గము నియమించేది. అందులో గొప్ప గొప్ప అనుచరులు వుండేవారు. వారు తనిఖీ కొరకు వెళ్ళేవారు. ఫిర్యాదు సరైనదని రుజువైనచో నిర్వహణ అధికారులపై చర్యలు తీసుకునేవారు.

(అల్ ఫారూఖ్, షబ్లీ నుఅమాని, పుట 189-193, దారుల్ ఇషాఅత్ కరాచి 1991).

నిర్వహణ అధికారుల గురించి ఫిర్యాదులు వచ్చినచో వారితో హజ్రత్ ఉమర్ రజి ఎలా వ్యవహరించేవారో తెలుపుతు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లు వ్రాసిరి. హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్‌హు సంఘటనే. కూఫ ప్రజలు తిరుగుబాటు వ్యవహారాలు చేసేవారు. ఫలానా న్యాయమూర్తి ఇట్లున్నాడు, ఫలానాలో ఈ లోపమున్నది ఫలానాలో ఆ లోపమున్నదని వారు తరచుగా తమ అధికారులకు వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసేవారు. వారి ఫిర్యాదులపై స్పందిస్తు హజ్రత్ ఉమర్ రజి అధికారులను మార్చి వేరే అధికారులను నియమించేవారు. వారు చెప్పినప్పుడల్లా అధికారులను మార్చేవారు. ఇలా మార్చుతుపోతే వారు ఫిర్యాదులు చేస్తూ వుంటారని, మీరు అధికారులను మార్చకండని కొందరు హజ్రత్ ఉమర్ రజికు సలహా ఇచ్చారు. కూఫా ప్రజలు అలసిపోయేంత వరకు నేను మార్చుతు పోతానని హజ్రత్ ఉమర్ రజి బదులిచ్చారు. ఇలా ఒక సుదీర్ఘ కాలము వరకు వారి నుండి ఫిర్యాదులు వచ్చినప్పుడు కూఫా వారికి గుణపాఠం చెప్పగలిగే గవర్నర్‌ను ఇక నేను పంపుతానని హజ్రత్ ఉమర్ రజి తెలియజేశారు. ఈ గవర్నర్ 19 సం॥ల వయసు గల ఒక నవయువకుడు. అనగా హజ్రత్ ఉమర్ రజి పంపిన నవయువకుని వయసు 19 సం॥లు వుండెను. వారు అబ్దుర్రహ్మాన్ బిన్ అబీ లైలా. 19 సం॥ల ఒక నవయువకుడు వారి కొరకు గవర్నర్‌గా నియమితుడై వచ్చాడని కూఫా వారికి తెలిసినప్పుడు, వారందరు కలిసి అతనిని అవహేళన చేయడానికి ఒక ప్రణాళిక రచించుకొన్నారు. కూఫా ప్రజలు అల్లరి చేయుటలో, గర్వములో ముందుండేవారు. కావున వారు పెద్ద పెద్ద వయస్కులైన అనగా 70, 80, 90, 90 సంవత్సరముల వయస్కులను ఏకము చేసి ఇట్లు తీర్మాణించారు. ఈ వృద్ధులందరు కలిసి నగరము శివారులో నగర

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

**నూరుల్ ఇస్లాం శాఖ:**
అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).

ప్రజలందరితో కలిసి అబ్దుర్రహ్మాన్‌ను స్వాగతించుటకు వెళ్దాము. హాస్యముగా నీ వయసెంత అని అడుగుదాము. వారిని వారి వయసు అడుగుదాము. అతడు సమాధానమిచ్చినప్పుడు ఇంత చిన్న కుర్రాడు మాకు గవర్నర్‌గా వచ్చాడని నవ్వుకుందాము. ఇదే పథకముతో వారిని స్వాగతించుటకు ప్రజలు నగరమునకు బయట రెండు మూడు మైళ్లు దూరము వచ్చిరి. ఒక గాడిదపై సవారీ చేస్తూ అబ్దుర్రహ్మాన్ బిన్ అబీ లైలా కూడ చేరుకున్నారు. కూఫా ప్రజలందరు వరుసలలో నిలబడ్డారు. అన్నిటికంటే ముందు వరుసలో వృద్ధ నాయకులున్నారు. అబ్దుర్రహ్మాన్ బిన్ అబీ లైలా చేరుకున్నప్పుడు మీరే మాకు గవర్నర్‌గా నియమితులై వచ్చారా! మీ పేరే అబ్దుర్రహ్మానా! అని ప్రజలు అడిగారు. అవునని వారు బదులిచ్చారు. అప్పుడు వారిలోని ఒక పెద్ద వృద్ధుడు ముందుకు వచ్చి మీ వయసెంత? అని ప్రశ్నించెను. వారిట్లు బదులిచ్చిరి. నా వయసా! మీరు నా వయసును అంచనా వేసుకొనుటకు ఆ సంఘటన గుర్తు చేసుకోండి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పది వేల మంది సైనికులకు సైన్యాధికారిగా నియమించి ఉసామా బిన్ జైద్ రజిను పంపించారు. ఆ సైన్యములో అబూబకర్ రజి, ఉమర్ రజికూడ ఉన్నారు. అప్పుడు ఉసామా బిన్ జైద్ రజి వయసెంత వుండెనో వారి కంటే నా వయసు ఒక్క సంవత్సరం ఎక్కువ అని సమాధానం ఇచ్చారు. ఇది వినగానే వారందరు నోరు వెళ్లబెట్టి పశ్చాత్తాపానికి గురై వెనక్కి జరిగారు. అనంతరం పరస్పరం ఇట్లు మాట్లాడుకున్నారు. ఈ బాలుడు ఇక్కడ వున్నంత వరకు మీరు ఏమి మాట్లాడకూడదు. లేనిచో ఇతడు తోలు తీయును. కావున వారు చాలా కాలము వరకు గవర్నర్‌గా ఉన్నారు. కూఫా ప్రజలు వారిని ఎదురించలేక పోయారు.

(ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 23, పుట 222-223).

ఇంకా పన్ను వసూలు చేయువారి వ్యవస్థ వుండెను. ఇరాఖ్, సిరియా విజయముల తర్వాత ఆస్తుల ఆదాయము నుండి ప్రభుత్వ పన్ను వ్యవస్థ వైపు దృష్టి సారించారు. రాజులు వారి పాలన కాలంలో స్థానిక ప్రజల నుండి భూములను బలవంతంగా లాక్కొని దర్బారీలకు, ధనికులకు ఇచ్చేవారు. కాని ముసల్మానుల ప్రభుత్వం ఆయా భూములను వారిని నుండి తీసుకొని ప్రజలకు తిరిగి ఇచ్చివేసింది. ఈ దేశములలో వ్యాపించిన అరబ్బులు వ్యవసాయము చేయకూడదని హజ్రత్ ఉమర్ రజి ఆదేశములు జారీ చేశారు. అనగా అరబ్ ప్రజలు వ్యవసాయము చేయరాదు. దీని ప్రయోజనమేమనగా స్థానిక ప్రజలకు వ్యవసాయము గురించి తెలిసినంత అరబ్బులకు తెలియకుండెను. ప్రతి ప్రాంతములోని వ్యవసాయ పద్ధతులు భిన్నంగా వుంటాయి. అందుకు బయటి నుండి వచ్చినవారు వ్యవసాయము చేయకూడదు. స్థానిక ప్రజలు వ్యవసాయము చేస్తారనే ఆదేశములు జారీ చేసిరి.

ఆస్తి పన్నును గతంలో బలవంతంగా వసూలు చేయబడేది. పన్ను గురించి నిబంధనలను నిర్ణయించిన తర్వాత హజ్రత్ ఉమర్ రజి పన్ను వసూలు చేయు పద్ధతులను చాలా సులభతరం చేశారు. క్రొత్త మార్పులు చేర్పులు చేశారు. జిమ్మీల (ఇస్లామీయ ప్రభుత్వములో నివసిస్తున్న పరమత పౌరుల) హక్కులను గౌరవించేవారు. పన్ను వసూలు చేసినప్పుడు ఎవరిపైనను దౌర్జన్యము చేయబడిందా అని అడిగేవారు. జిమ్మీలైన పౌరులు పారసీకులు లేదా క్రైస్తవుల అభిప్రాయము తెలుసుకునేవారు. వారి అభిప్రాయములను గౌరవించేవారు. (అల్ ఫారూఖ్, షుబ్లీ నుఅమాని, పుట 198, 202, 207, 208, దారుల్ ఇషాఅత్ కరాచి 1991)

వ్యవసాయ అభివృద్ధి కొరకు బీడు భూముల గురించి ఎవరు వారిని సాగు చేస్తారో ఆ భూములు వారికే దక్కుతాయని హజ్రత్ ఉమర్ రజి ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు మూడు సంవత్సరముల వ్యవధి ఇవ్వబడెను. కాలువలు త్రవ్వించారు. నీటిపారుదల శాఖను ఏర్పాటు చేశారు. ఇది చెరువులు మొదలగు వాటిని ఏర్పాటు చేయుటకు కృషి చేసేది. తద్వారా వ్యవసాయము అభివృద్ధి చెందెను.(అల్ ఫారూఖ్, షుబ్లీ నుఅమాని, పుట 209-210 దారుల్ ఇషాఅత్ కరాచి 1991)

ఇచట ఈ కొద్ది ఈ పనులను నేను ప్రస్తావించాను. హజ్రత్ ఉమర్ రజి ప్రస్తావన ఇంకా కొనసాగుతుంది. తర్వాత ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్.

నేడు నేనొక ప్రకటన కూడ చేయదలచితిని. అహ్మదియ్యాహ్ ఇన్‌సైక్లోపీడియా తయారు చేయబడినది. అది నేడు ప్రారంభించబడును. కేంద్ర ఆర్కై, రిసెర్చ్ విభాగము దీనిని తయారు చేసినది. కొంత కాలము క్రితము వారు దీని పని ప్రారంభించిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పుడే వెబ్‌సైట్ ఆన్‌లైన్ రూపంలో జమాఅత్ సభ్యులకు అందుబాటులో వుంటుంది. ఇప్పుడు దీనిని ahmadipedia.org ద్వారా పొందవచ్చును. అక్కడ అవసరమున్న విషయములు తెలుసుకొనుటకు ఒక సెర్చ్ ఇంజన్ రూంలో home page తెరుచుకొనును. దీనిని చాలా సాదాగా వినియోగించుటకు సులభతరం చేయబడెను. జమాఅత్ పుస్తకములు, జీవిత చరిత్రలు, వివిధ సంఘటనలు, భవనముల గురించి ప్రాథమిక విషయములు పొందుపర్చబడినవి. ప్రతి చేర్పులతో సంబంధిత వెబ్‌సైట్స్, వీడియోలు, జమాఅత్ పత్రికల వ్యాసముల లింక్స్ కూడ ఇవ్వబడినవి. తద్వారా పూర్తి వివరములు వాటి ద్వారా తెలుసుకోవచ్చును. వివరముల కొరకు ఇవ్వబడిన లింక్‌ల మరో లాభమేమనగా అహ్మదియ్యాహ్ జమాఅత్ ఇతర వెబ్‌సైట్లను వీక్షకులు చూడవచ్చును. ఇంకా మొత్తం దినపత్రికలు, వార, మాస పత్రికలను సందర్శించవచ్చును. ప్రపంచవ్యాప్తముగా వ్యాపించి వున్న అహ్మదీయుల వద్ద ఎక్కడా ముద్రించబడని లాభసాటి విషయములు వున్నాయి. అహ్మదీపీడియా వెబ్‌సైట్‌లో ఒక అవకాశము contribute అని ఇవ్వబడినది. దాని ద్వారా ఎవరైనా ఏదేని అంశము గురించి తమ జ్ఞానములను లేదా సాక్ష్యములను లేదా దస్తావేజులను పొందుపర్చవచ్చును. దానిని స్వయంగా నేరుగా చేర్చే బదులు వారు దీని నిర్వాహకులను అందిస్తారు. అందించిన విషయములను పరిశీలించిన, దృవీకరించిన తర్వాత దానిని సంబంధిత అంశములో చేర్చబడును. ఇలా ఈ వెబ్‌సైట్ మొత్తం జమాఅత్ సహాయముతో కొనసాగే ఒక ప్రాజెక్ట్ అగును. ఇన్‌షాఅల్లాహ్. ప్రతి అహ్మదీ కొరకు ఉపయోగపడును. వెబ్‌సైట్ మీద ఎవరికైనా అవసరమున్న విషయములు లభించనిచో వారు అహ్మదిపీడియాను సంప్రదించినచో వారికి అవసరమున్న విషయములను అందుబాటులో తెచ్చుటకు ప్రయత్నించబడును. ఇంకా వీరిట్లు వ్రాసిరి. ఈ వివరములన్నియు దృవీకరించిన తర్వాతనే అందుబాటులో వుంచబడినవి. కాని ఈ వివరములకు విరుద్ధంగా ఎవరి వద్దనైనా సాక్ష్యములు వున్నచో అటువంటి సాక్ష్యములను మాకు పంపించండి. పరిశీలించిన తర్వాత జమాఅత్ చరిత్రను పూర్తి నమ్మశక్యంగా భద్రపరచబడును. ఈ వెబ్‌సైట్‌ను తయారు చేయుటకు సాంకేతిక దశలన్నిటిని కేంద్ర ఐ.టి. శాఖ ఎంతో చక్కగా నిర్వహించినది. ఐ.టి. శాఖ వారు చాలా శ్రమించారు. ఇందులో వారి పక్కా ఉద్యోగులతో పాటు వాలంటీర్లు కూడ వున్నారు. వివరములు అందించుటకు కేంద్ర ఆర్కై విభాగ మురబ్బీలు, వాలంటీర్లు చాలా కష్టపడ్డారు. వివరములు సేకరించుటకు, ఉర్దు నుండి అనువాదమును అప్‌లోడ్ చేయుటకు మొదలగు పనులన్నిటికి నిర్విరామంగా పని చేశారు. ఈ వెబ్‌సైట్ కొరకు పని చేసిన వారందరికి అల్లాహ్ తఆలా ప్రతిఫలము నొసంగుగాక! జుమా నమాజ్ తర్వాత నేడు ఈ వెబ్‌సైట్‌ను ప్రారంభించెదను. ఇన్‌షాఅల్లాహ్.

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసించుడు. ఇది మీకు మంచిది.అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ అశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ అశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

18 అక్టోబర్ 2013, జుమా రోజు.

ఒక పాత్రికేయుడు ఈ విధముగా ప్రశ్నించాడు. మిమ్ములను అనుసరించునట్టి సుమారు 10 లక్షల కంటే అధిక జనాబా పాకిస్తాలో ఉన్నది. అక్కడి ప్రభుత్వం సిద్ధాంతపరమైన విభేధాలను ఆధారము చేసుకొని మీ జమాఅత్‌ను ముస్లిమేతర జమాఅత్‌గా ప్రకటించింది. కావున పాకిస్తాన్‌లో ఉన్నటువంటి మీ జమాఅత్ పరిస్థితులు గతంలో కంటే ఉత్తమముగా ఉన్నాయా?.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ విధముగా సమాధానం ఇచ్చారు: ముందుగా నేను మీ ఆలోచనను సరిచేస్తాను. అదేమనగా పాకిస్తాన్ ప్రభుత్వం మమ్ములను ముస్లిమేతరులని ప్రకటించిన సమయంలో ఈ విధముగా లిఖితపూర్వకముగా ప్రకటన చేసింది. ..........దాని అర్థమేమనగా, వారు మమ్ములను కేవలం రాజ్యాంగ పరంగా, చట్టపరంగా ముస్లిమేతరులని నిర్ధారించుటకు ప్రయత్నించారు. కాని మా విశ్వాసం ఏమిటనగా, ఏ ప్రభుత్వానికి, ఏ రాజకీయ పార్టీకి ఒక వ్యక్తి అతడు ఏ ధర్మమునకు చెందినవాడని తీర్మాణించే హక్కు లేదు. స్వయముగా మానవుడే తాను ఏ ధర్మమును ఎంచుకోవాలని నిర్ణయించుకుంటాడు.

మరల ఆ పాత్రికేయుడు ఈ విధముగా ప్రశ్నించాడు. ఇండోనేషియాలో అహ్మదీయులపై దౌర్జన్యపూరిత దాడులు చేశారు. ఒకవేళ మీరు మీ జమాఅత్‌ను గూర్చి ప్రచారం చేసినచో మిమ్ములను బంధిస్తాము అని అక్కడి ప్రభుత్వాలు కూడ మీ అనుచరులను భయపెడుతున్నాయి. మానవ హక్కుల సంఘాలు ఈ విధానాన్ని ఖండించాయి. కావున మీరు ఇండోనేషియన్ ప్రభుత్వానికి ఎలాంటి సమాధానం ఇవ్వాలనుకుంటున్నారు?.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ విధముగా సమాధానం ఇచ్చారు: ఒకవేళ నిజమైన న్యాయవ్యవస్థ కొనసాగుచున్నచో, ప్రతీ పౌరుడికి అతని హక్కులు లభిస్తున్నచో ఏ ప్రభుత్వం కూడ ఏ వ్యక్తి ధార్మిక విషయంలో కలుగజేసుకోవడానికి ఆసక్తి చూపదు. కావున ఇండోనేషియన్ ప్రభుత్వము ఏ వ్యక్తి ధార్మిక విషయాలలో జోక్యం చేసుకోకూడదు. ఆ ప్రభుత్వానికి ఆ దేశ ప్రజల హక్కులు చెల్లించుటకు నిరాకరించు హక్కు కూడ లేదు. కావున తమ దేశ పౌరులందరితో ఒకే విధముగా వ్యవహరించవలసిన బాధ్యత అక్కడి ప్రభుత్వానికి ఉన్నది.

మరల ఆ పాత్రికేయుడు ఈ విధముగా ప్రశ్నించాడు: అహ్మదియ్య ముస్లిం జమాఅత్ మార్గదర్శులుగా, సర్వధర్మ సామరస్యతను నెలకొల్పడం కోసం మీరు చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. మీ ఈ ప్రయత్నాలు ఫలించాయని మీరు భావిస్తున్నారా?.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ విధముగా సమాధానమిచ్చారు: ఎంతో విశాల దృక్పథంతో మమ్ములను స్వీకరిస్తున్నారు. పైగా మా నినాదం కూడ " అందరిని ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు" అన్నిచోట్ల అది మతపరమైన సంఘాలుగాని, పార్టీలుగాని, మరేదైన ప్రాపంచిక సంఘాలే గాని చాలా ఆసక్తిని కనబర్చుతున్నారు. వాస్తవానికి ఇదే స్వచ్ఛమైన ఇస్లాం రూపం.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ మరల ఈ విధముగా తెలిపారు: ఇస్లాం యొక్క అర్థము కూడ శాంతి, సామరస్యతలు. అభిమానం, ఒప్పందం. ఇవే ఇస్లాం యొక్క నిజమైన సందేశాలు. ఈ సందేశాన్ని మేము ఏ ప్రాంతానికి తీసుకవెళ్ళిన కూడ అక్కడి వారు చాలా ఇష్టపడుతున్నారు. పైగా వాటి ఫలితాలు కూడ వెలువడుతున్నాయి.

మరల ఆ పాత్రికేయుడు ఈ విధముగా ప్రశ్నించాడు: మీ దృష్టిలో పాకిస్తాన్ మరియు ఇండోనేషియా వంటి దేశాలలో మీ జమాఅత్ ప్రజలు అన్ని రకాల పీడనాలు, భయాందోళనల నుండి స్వేచ్ఛను పొంది ఎంతో స్వతంత్రముగా మీ సిద్ధాంతాలను అనుసరించే రోజు వస్తుందని మీరు నమ్ముతున్నారా?.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానం ఇచ్చారు. ఇండోనేషియా విషయానికి వచ్చినచో మేము మా సిద్ధాంతాలకు అనుగుణముగా నడుచుకోవద్దనే ఎలాంటి చట్టము అక్కడ లేదు. కాని అక్కడి ఇక్కడి చిన్న చిన్న ప్రాంతాలలో ఆయా ప్రాంతీయ సంస్థలు కొంత మేరకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాని పాకిస్తాన్ పరిస్థితులను చూసుకున్నచో అందుకు భిన్నముగా ఉన్నాయి. అక్కడ మేము స్వతంత్రముగా మా సిద్ధాంతాలకు అనుగుణముగా నడుచుకోలేక పోతున్నాము. కాని ఒక రోజు తప్పకుండా ఈ పరిస్థితులు మారిపోతాయని, ఆ సమయంలో ప్రపంచం మొత్తంలో ఎంతో స్వతంత్రముగా మేము మా సిద్ధాంతాలకు అనుగుణముగా నడుచుకొను రోజు తప్పకుండా వస్తుందనే విశ్వాసం మాకు ఉన్నది.

కార్యక్రమము చివరిలో ఆ పాత్రికేయుడు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఈ ఇంటర్వూ ప్రపంచానికి చెందిన 46 దేశాలలో ప్రసారం చేయడం జరిగింది. టెలివిజన్ "ఏబిసి న్యూస్" చాలెన్‌ను ప్రపంచంలోని 46 దేశాల ప్రజలు చూస్తుంటారు, వింటుంటారు. ఈ విధముగా అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆయా దేశాలలో లక్షలాది ప్రజలు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారి వాక్కు ద్వారా అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం సందేశాన్ని వినే భాగ్యాన్ని పొందారు.

ప్రపంచములో ఏ టీ.వి చానల్స్‌కు కూడ ఇంత పెద్ద మొత్తంలో నేటి వరకు కవరేజీ లేదు. ఈ చానల్‌ను కేవలం ఆ దేశంలోనే గాకుండా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి 46 దేశాల ప్రజలు కూడ చూస్తున్నారు. ఇది కేవలం దేవుని అభీష్టం మేరకు జరుగుతుంది. రాబోవు రోజులలో అహ్మదియ్యత్‌కు వైభవోపేతమైన విజయాలను చేకూర్చడానికి నూతన మార్గాలను తెరుస్తూ పోతుంది. మరల ప్రతి రోబోవు రోజు గత రోజు కంటే ఎక్కువ శుభవార్తలను, విజయాలను తీసుకొని వచ్చును. సుబ్‌హానల్లాహి వబిహమ్‌దిహీ సుబ్‌హానల్లాహిల్ అజీమ్.

అక్టోబర్ 19, 2013, శనివారం:-

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం 5 గంటల 10 నిమిషాలకు మస్జిద్ బైతుల్ హుదాకు చేరుకొని ఫజర్ నమాజ్ చదువించారు. నమాజ్ చదువించిన తరువాత తిరిగి తమ నివాసానికి వెళ్ళిపోయారు.

ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కార్యాలయపు లేఖలను, నివేధికలను, ఇతర దేశాల నుండి వచ్చే ఫ్యాక్స్ మరియు నివేధికలను పరిశీలించి అందుకు తగిన సూచనలను, సలహాలను ఇచ్చారు.

ఆ తరువాత కార్యక్రమము మేరకు 11గంటలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ కార్యాలయానికి చేరుకున్నారు.

ఎస్‌బిఎస్ రేడియో స్టేషన్ ప్రతినిధులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిని ఇంటర్వూ చేశారు.

ఆస్ట్రేలియాకు చెందిన ఒక ప్రభుత్వ రేడియో స్టేషన్ అయినా ఎస్‌బిఎస్ ప్రతినిధులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఇంటర్వూ కొరకు ముందు నుండే హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా కోసం వేచి ఉన్నారు.

ఎస్‌బిఎస్ అనేది ఒక జాతీయ స్థాయికి చెందిన ప్రభుత్వ రేడియో స్టేషన్. ఈ రేడియో స్టేషన్ నుండి ప్రపంచానికి చెందిన 74 వివిధ భాషలలో కార్యక్రమాలు ప్రసారం చేయబడుతాయి.

జర్నలిస్ట్ హుజూర్ అన్వర్‌ను అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి మాకు తెలుపండి, ఈ జమాఅత్ ఎప్పుడు, ఏ కారణం చేత స్థాపించబడింది. ఏ విధముగా ఈ జమాఅత్ వ్యాపిస్తుపోతుంది? అని మొదటి ప్రశ్నను అడిగారు.

**హదీస్ వాఖ్యములు**

**"ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను"**

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: ***SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)***

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా సమాధానం ఇచ్చారు: ఇందుకోసం మనం ముందుగా 1400 సంవత్సరాలు వెనుకకు వెళ్ళి ఆలోచించవలసి ఉంటుంది. ఆ కాలంలో దైవ ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఒక భవిష్యవాణి చేశారు. అదేమనగా, ఇస్లాం కేవలం నామమాత్రముగా ఉంటుంది కాని వాస్తవికత కనిపించదు, పదాలు తప్ప ఖుర్ఆన్ గ్రంథానికి మరెలాంటి విశిష్టతల లభించదు, అది ఒక అంధాకార కాలము అనబడుతుంది. ఆ తరువాత 14వ శతాబ్దములో అల్లాహ్ తాలా ఒక సంఘసంస్కర్తను అవతరింపజేయును. ఒక రిఫార్మర్ అవతరించును. అతనికి మసీహ్ మరియు మహ్ది అనే బిరుదులు ఇవ్వబడుతాయి. అతడు ఇస్లామీయ సమాజంలో నుండే అవతరించును. పవిత్ర ఖుర్ఆన్ బోధనలను, ఇస్లాం యొక్క అసలైన బోధనలను, విద్యలను ప్రపంచంలో వ్యాపింపజేయును.

దైవ ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణి ప్రకారం రావలసిన మసీహ్ మరియు మహ్ది ఆయా సంకేతాల కాలంలో అవతరించాడని మేము విశ్వసించుతున్నాము. దైవ ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ కాలమును గూర్చియే భవిష్యవాణి చేశారు. కావున ఈ కాలపు ఆ సంఘ సంస్కర్త 1889వ సం॥లో అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను స్థాపించారు.

దైవ ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించబోవు మసీహ్ మరియు మహ్ది సత్య నిదర్శనం కోసం తెల్పినట్టి సంకేతాలలో ఒక సంకేతం రమజాన్ మాసంలో సూర్యచంద్రులకు గ్రహణాలు పట్టుతాయని, అవి కూడ వాటి నిర్ణయిత రోజులలోనే అని తెలిపారు. కావున మేము మసీహ్ మరియు మహ్దిగా విశ్వసించు హ|జ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాతు వస్సలాం దైవ ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణి ప్రకారం మసీహ్ మరియు మహ్దిగా ప్రకటన చేశారు. ఆ క్రమంలోనే వారు ఈ అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను స్థాపించారు. అలా వారు (అ) ప్రకటన చేసిన తరువాత 1894వ సం॥లో ప్రపంచపు తూర్పు దేశాలలో రమజాన్ మాసంలో వాటి వాటి నిర్ణయిత తేదిలలో సూర్యచంద్రులకు గ్రహణాలు పట్టాయి. ఆ తరువాత ప్రపంచపు పశ్చిమ దేశాలలో 1895వ సం॥లో రమజాన్ మాసంలో వాటి వాటి నిర్ణయిత తేదిలలో సూర్యచంద్రులకు గ్రహణాలు పట్టాయి. ఇది వారి ప్రకటనకు దేవుని వైపు నుండి ఒక సత్య నిదర్శం.

హ|జ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మరియు మహ్ది మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: దైవ ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసిన మసీహ్ మరియు మహ్దిని నేనే. కావునా మానవజాతి తమ సృష్టికర్తను గుర్తించి, అతని వైపు మోకరిల్లుచూ, దేవుని ఇతర దాసుల హక్కులను చెల్లించునట్లుగా సంస్కరించడం నా అవతరణ ఉద్దేశం.

మొత్తానికి దేవుని హక్కులను, అతని దాసుల హక్కులను చెల్లింప జేయుటకు వారు (అ) అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను స్థాపించారు.

1889లో హ|జ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారు అహ్మదియ్య ముస్లింను జమాఅత్‌ను స్థాపించినచో వారు (అ) మృతి చెందిన తరువాత ఏ విధానంను అనుసరించి ఈ జమాఅత్ కార్యకలాపాలు కొనసాగుచున్నాయి? ఖలీఫాలను ఎన్నుకోవడం కోసం ఏ విధానాన్ని అనుసరిస్తుంటారు? అని మరల ఆ జర్నలిస్ట్ ప్రశ్నించారు.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా సమాధానం ఇచ్చారు: దైవ ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశాలు లేకుండా మేము ఏ పనిని చేయము. దైవ ప్రవక్త హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భములో ఈ విధముగా తెలిపారు: అల్లాహ్ తాలా కోరునంత కాలం మీలో ప్రవక్తుత్వం కొనసాగుతుంది. ఆ తరువాత ప్రవక్తుత్వ విధానంపై కొనసాగు ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమవుతుంది. మరల అల్లాహ్ తాలా కోరునంత కాలం ఈ వ్యవస్థ కొనసాగుతుంది. ఆ తరువాత ఈ అనుగ్రహంను కూడ ఎత్తివేయ బడుతుంది. ఆ తరువాత బాధలకు గురి చేయు చక్రవర్తుల కాలం వస్తుంది. ఈ కాలం ముగిసిన తరువాత దేవుని అభీష్టం మేరకు అంతకు మించి ప్రజలపై దౌర్జన్యాలు చేయునట్టి రాజరిక వ్యవస్థలు ప్రారంభమవుతాయి. అది ఒక అంధాకార, అజ్ఞాన కాలము అనబడుతుంది. ఆ తరువాత మరల అల్లాహ్ తాలా ప్రవక్తుత్వ విధానంపై కొనసాగునట్టి ఖిలాఫత్ వ్యవస్థను పునః ప్రారంభించును.

**అహ్మదియ్య జమాఅత్ ఆవశ్యకత :**

పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాల అంతర్గత సారంశమును, బహిర్గతరూపాలను అర్థంచేసుకోనంత వరకు హ|జ్రత్ ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధ్యాత్మిక సింహాసనంపై మరల కూర్చొబెట్టు కార్యమును పూర్తి చేయుటలో ప్రగతి సాధించలేరని ముస్లింలకు ప్రప్రథమముగా హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. దీని కొరకు వారు ఒక సంఘమును స్థాపించిరి. ధర్మమునకు ప్రాపంచిక విషయముల కంటె ఎక్కువ ప్రాధాన్యతనిచ్చుదుమను షరతును బైఅతు ప్రతిజ్ఞయందు పొందుపరచెను . చీడపురుగుల వలే ముస్లింలను నాశనము చేయు విషయము కూడ ఇదే. ప్రపంచము వారి చేతికి అందనప్పటికి వారు దాని వైపే పరుగిడుచుండిరి. ఇస్లాం ప్రగతి వారి దృష్టిలో రాజరిక ప్రాప్తి, ముస్లిములనబడు వారి విద్యా, వ్యాపార అబివృద్ధి మాత్రమే. నామమాత్రపు ముస్లింలవలె గాక ఆచరణయోగ్యమైన ముస్లింలుగా తిర్చిదిద్దుటకు ప్రపంచమునకు హ|జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంవచ్చి యుండిరి.దాని నిర్వచనము పవిత్ర ఖురాన్ యందు ఇట్లు గలదు. **"మన్ అస్లమ వజ్‌హహు లిల్లాహి"** తమ సర్వస్వమును అల్లాహ్‌కు సమర్పించుకొనుము. తమ ప్రాపంచిక అవసరాలను ధార్మిక అవసరాలకు అనుగుణముగా మార్చుకొనుట. ఇది సాధారణ విషయం కాదు. ఇతర ధర్మములకు, ఇస్లాం ధర్మమునకు గల తేడా ఇదియే. మీరు విద్యను అభ్యసించకుము, వ్యాపారము చేయకుము, పరిశ్రమలను స్థాపించకుము, తమ ప్రభుత్వములను రక్షించుకొనుటకు ప్రయత్నించకుము అని ఇస్లాం ఆదేశించడం లేదు. అది కేవలం మానవుని దృష్టికోణమును, అలోచన సరళిని మాత్రమే మార్చును. సర్వ కార్య పరిష్కార మార్గాలు రెండు. ఒకటి పొట్టుతో లోపలనున్న పప్పును పొందుట. రెండవది పప్పును పొందుట. పొట్టుతో పప్పును పొందుగోరు వాని జయము తప్పనిసరి కాదు. కాని పప్పు పొందు వానికి పొట్టు కూడ లభించును. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరుల కృషి ధర్మము కొరకు మాత్రమే ఉండేది, అంతమాత్రమునే వారు ప్రాపంచిక సుఖములు పొందక పోవడం అనేది సత్యదూరము, ధర్మము లభించు వారి వెనుక ప్రపంచము బానిసగా వచ్చును. కాని ప్రపంచముతో ధర్మము పొందడమనేది దుర్లభము. అలా ఏనాడు అది లభించదు. అలాగైతే ఒకప్పుడు మిగిలిన ధర్మముకూడ చేయిజారును. కావున ప్రవక్తల పద్ధతిని అవలంబించి అల్లాహ్ ఆదేశాలననుసరించి ధర్మమును పొందుమని హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆదేశించిరి. వీరు వచ్చినప్పుడు ముస్లిములలో రెండు విధములైన ఉద్యమములుండేవి, ఒకటి ముస్లిములు బలహీనులైరి కనుక వారు ప్రాపంచిక బలమును పొందుటకు ప్రయత్నించవలెను. వీరి రెండవ ఉద్యమము ధర్మమును శ్రద్ధతో అమలు చేసినచో అల్లాహ్ ప్రపంచమును తప్పక ప్రసాదించును.

ప్రార్ధనా, ఉపవాస వ్రతాల శ్రద్ద చూపించి, మంచి వారిని పరదాలో నుంచు స్త్రీలవలే చేయు సూఫీల ఉద్యమము వలే ఇది యున్నదని కొందరు తప్పుగా భావించిరి. వీరు ఈ విధముగా చేసినచో నిశ్చయముగా పప్పు పేరిట పొట్టును పొందు బోధచేయువారు. కాని వీరిట్లు చేయలేదు. మానవుని మేదస్సును పెంపొందించి, జ్ఞానాన్ని ప్రకాశింపజేసే, తెలివిని చురుకుగా చేయుటకు అల్లాహ్ ధర్మమును ప్రసాధించునని వారు బోధించిరి. నిజాయితిగా ధర్మమును పాటించు వానిలో ధర్మము, నైతిక విలువలను, కార్యములను ఆశించు శక్తిని, త్యాగము, దానములు చేయు స్వభావమును పుట్టించునని వీరు బోధించిరి. మీరు ప్రార్ధనలు సలుపుము, ఉపవాస వ్రతమునాచరించుము, హజ్ చేయుము, జకాత్ చెల్లించుము, కాని ఆ ప్రార్ధనలు, ఆ ఉపవాసాలు, ఆ హజ్, పవిత్ర ఖురాన్ చూపినట్లుండవలెను. పవిత్ర ఖురాన్ మిమ్ములను గుంజిల్లు తీయమని కోరడం లేదు, మీరు ఉపవాసము ఉండుమని గాని, నిరార్ధకముగా తమ దేశమును విడుచుటకు గాని, తమ సంపత్తిని వ్యర్థపరుచుకొనుమని గాని కోరడంలేదు. ప్రార్ధనను గూర్చి పవిత్ర ఖురాన్ ఇట్లు చెప్పెను, **"ఇన్న స్సలాత తన్‌హ అనిల్ ఫహషాయి వల్ మున్కరి"** ప్రార్ధన మీనుండి దౌష్ట్యమును, నిరాకరణను దూరము చేయును. పవిత్ర ఖురాన్ తెల్పిన ఫలితము మీప్రార్ధన నుండి రానిచో మీ ప్రార్ధన ప్రార్ధన కాదు, ఉపవాస వ్రతమును గూర్చి పవిత్ర ఖురాన్ ఇట్లు నుడివెను **"ల అల్లకుమ్ తత్తకూన్"** మీపై ఉపవాస వ్రతము నిర్ణయించబడినది. మీరు ఉపవాస వ్రతము ఆచరించినప్పుడు పై ఫలితము రానిచో మీరు ఉపవాస వ్రతమును గాక ఉపవాసమును మాత్రమే పాటింతురని మిమ్ము ఉపవాసమునకు గురి చేయు ఉద్దేశ్యము అల్లాహ్‌కు లేదు. హజ్‌ను గూర్చి ఇట్లు నుడివెను: ఇది తిరగబడు ఆలోచనలను ఆపి, పరస్పర జగడములను రూపుమాపును. అనగా హజ్ తిరుగుబాటు తనమును, వ్యసనమును, దౌష్ట్యములను, కలహాలు దూరము చేయు సాధనము. " జకాత్‌ను గూర్చి ఇట్లు గలదు: **"కుజ్ మిన్ అమ్వాలిహిమ్ సదకాతిన్ తుతహ్హిర్‌హుమ్ వతు జక్కిహిమ్ బిహీ"**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL / 2016 / 68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 29, JUL 2021 Issue No. 30.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

దానము వ్యక్తిత్వమును పరిశుద్ధ పరుచుటకు, హృదయము ఆలోచనలకు పవిత్రత నొసంగుటకు నిర్ణయించబడినది, పై ఫలితములు రానిచో మీ దానము, మీ హజ్ కేవలము ప్రదర్శనములే, కావున మీరు ప్రార్ధనలు సలుపుము, ఉపవాస వ్రతమును నిర్వర్తించుము, దానములు చేయుము, హజ్ ఒనరించుము కాని వాటి ఫలితములు వచ్చినప్పుడు మాత్రమే అవి స్వీకరించ బడును. మీరు దౌష్ట్యమును, నిరాకరణను వదిలివేయుము. అల్లాహ్‌కు బయపడుము. అబద్ధము, మోసము, దుర్మార్గము, జగడముల నుండి దూరముండుము. వ్యక్తిగత, జాతియ పరిశుద్ధత, హృదయ పవిత్రత మీకు లభించవలెయును. ఈ ఫలితము కల్గని వానిని నేను నా సంఘము లోని వాడు కాడని నిర్ధారింతుననిరి. సారంశమును పొందుట అల్లాహ్ ఉద్దేశ్యమని ఇస్లాం ఏఒక్క ఆదేశము కూడ అవివేకముది కాదని, అల్లాహ్ కన్నులకు కనిపించడు గాని, హృదయమునకు కనిపించునని, అల్లాహ్‌ను చేతులతో స్పర్శించలేము కాని, ప్రేమా భిమానాలతో స్పర్శించగలమని పలికిరి. ధర్మ ఉద్దేశ్యము జ్ఞానవయవాలను అదుపు చేయుట కాదు, హృదయమును, ఆలోచనా సరళిని పరిశుద్ధ పరుచుకొని అల్లాహ్‌ను దర్శించు శక్తులుద్భవించి అతనిని స్పర్శించగలిగి, అతని పిలుపును వినుటయేనని అనిరి. ఈ విషయములను సూచించుచు ఇస్లాం ప్రగతి కొరకు వీరు ఒక క్రొత్త మార్గమును చూపెను, ఫలితముగా ఒక చిన్నపాటి సంఘము, అదికూడ ప్రపంచము కన్న ధర్మమునకే అధిక ప్రాధాన్యతనిచ్చు సంఘము ఏర్పడినది. ఇస్లామ్ ఆధ్యాత్మికా భివృద్ధికి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక ప్రభుత్వము కొరకు అన్ని రకాల త్యాగములకై సిద్దపడెను. ఎక్కడ ఒక చిన్న వ్యవస్థ, ఎక్కడ ముస్లిముల సమూహము? మీరిది ఆలోచించితిరా? ఇస్లామ్ ప్రచారము, ప్రగతి కొరకు ఈ చిన్న వ్యవస్థ చేయుచున్న కృషిలో వీరికంటే వేలరెట్లు అధికముగా నున్న ముస్లిములు ఈ సంఘమంతైన లేదా వీరు చేయుచున్న కృషిలో కనీసం నాల్గువ వంతైన చేయుచున్నారా? ఈ మార్పు ఎలా కల్గెను? అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అహ్మదియులను ప్రపంచము కన్న ధర్మమునకే అధిక ప్రాముఖ్యతనిమ్మని ఆదేశించిరి, ఈ సత్యము అహ్మదియులకు తెలిసినప్పుడు వీరి ఆచరణలలోనే మార్పు కల్గినది. ఒక నిజమైన అహ్మదీయుని ప్రార్ధన, ఒక సామాన్య ముస్లిము ప్రార్ధనలా కాదు. రూపము, వాక్యములు అవేఅయినను అహ్మదియుని ప్రార్ధన, ప్రార్ధనా నిమిత్తము సలుపును. అల్లాహ్‌తో సంబంధము పెంచుకొనుటకు సలుపును, మిగితావారు అల్లాహ్‌తో సంబంధమేర్పరచుటకు ప్రార్ధనలు చేయుదురా? అని ప్రశ్నించవచ్చును. నా సమాధానము ఏనాటికి కాదు అనియే యుండును. ఎందుకనగా దురదృష్ఠము కొలది ముస్లిములలో నేడు అల్లాహ్‌తో సూటి సంబంధమేర్పడదనే భావము చోటుచేసుకున్నది. అల్లాహ్ ఇప్పుడు తన దాసులతో మాట్లాడడు, దాసుడు అల్లాహ్‌తో ఏ పనిని కూడ చేయించలేడను తప్పుడు భావన వారిలో ఉద్భవించినది. మీరే ఆలోచించుము. ఇట్టి ఆలోచనల మధ్య ఆ శ్రద్ద ఎలా కల్గును. అల్లాహ్ సువార్త వాణిని తిరస్కరించు చున్నారు. అంతకు పూర్వము అల్లాహ్ సువార్త వాణి అవతరణను నమ్మువారుండిరి.ఇంతే కాదు అల్లాహ్ తమతో మాట్లాడునను వారుకూడ లేకపోలేదు. కాని శతాబ్దినుండి ముస్లిములు పూర్తిగా అల్లాహ్ సువార్త వాణి అవతరించదని నమ్మివున్నారు. ఇట్టి ప్రకటనను కొందరు ఉలమాలు అవిశ్వాసముగా నిర్ణయించారు.

అల్లాహ్ నాతో మాటలాడునని, నాతోనే కాకుండ నన్ను అనుసరించి, నా అడుగుజాడలో నడుచువానితో, నా బోధనను నమ్మి నా మార్గదర్శనమును స్వీకరించువానితో కూడ అల్లాహ్ మాట్లాడు నని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రపంచమునకు తెల్పెను. నిరంతరము వారు అల్లాహ్ మాటలను ప్రపంచమునకు తెలియజేసెను. తమ అనుయాయులను కూడ అల్లాహ్ యొక్క ఈ వరముల ప్రాప్తికి ప్రయత్నించుమని ప్రోత్సహించెను. ఒక ముస్లిం ఐదు పర్యాయములు అల్లాహ్‌తో ఇట్లు ప్రార్ధించును. **"ఇహిది నస్సిరాతల్ ముస్తకీమ్ సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం"** ఓ అల్లాహ్! మాకు సత్పదము చూపుము. అది కూడ నీవు వరములు అవతరంపజేసిన వారి మార్గము. తెలుసుకొనుము.అనగా పూర్వపు ప్రవక్తలు, ఇతని ఈ యాచన శాశ్వితముగా వ్యర్ధమయ్యేనా? ఇది సాధ్యమేనా? గలరు. ఇదొక గొప్ప నిదర్శనము. మానవుడు తమ నిర్ణయంలో తప్పుచేయగలడు కాని అల్లాహ్ తమ మార్గదర్శనములో తప్పుచేయలేడు గదా! తన సత్యమును గుర్తెరుగుటకు ఈవిధమైన నిర్ణయ పద్ధతిని, ప్రవేశపెట్టు ఆవ్యక్తికి తన సత్యముపై ఎంత నమ్మకము గలదో ఊహించుము. ఒక అసత్యవాది తనను గూర్చి అల్లాహ్‌తో అడుగుమని అనగలడా! ఒక అసత్యవాది ఈవిధమైన నిర్ణయము అతనివైపే అగునని భావించగలడా? అల్లాహ్‌వైపు నుండి కానిచో ఇట్టి నిర్ణయపద్ధతిని అవలంభించినచో తనకు విరుద్ధముగా తానే డిగ్రి జారిచేయువాడగును. తనకాళ్ళపై తానే గొడ్డలి వేసుకొనిన వాడగును కదా! కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఎల్లప్పుడు ప్రపంచము ముందు "నేను వేల సంఖ్యలో నిదర్శనములు చూపించగలను ఈ నిదర్శనములు మిమ్ములను తృప్తిపరచనిచో నావిషయమును, నావ్యతిరేకుల విషయములను వదిలివేసి, నేను సత్యవాదినో, అసత్యవాదినో అల్లాహ్ సన్నిధిలో యాచించుము. అల్లాహ్ నన్ను అసత్యవాది అనినచో నిస్సందేహముగా నేను అసత్యవాదినే. కాని అల్లాహ్ నన్ను సత్యవాది అని నిర్ణయించినచో నన్ను మీరు స్వీకరించుటకు బదులు నిరాకరించుటకు కారణమేమి?

ఓ సోదరులారా! సరియగు నిర్ణయపద్ధతిదే. వేలసంఖ్యలో దీనినుండి లాభము పొందిరి. ఈ నిర్ణయపద్ధతిని అవలంభించు వారందరు దీనిని నుండి లాభము పొందగలరు. వీరు భావించు ప్రపంచము కన్న ధర్మ ప్రాధాన్యత వివేకము ఈనిర్ణయ పద్ధతినందు గలదు. ప్రపంచ వస్తువులు చూపించుటకు కన్నులు, అర్దము చేసుకొనుటకు తెలివి, వస్తువులను చూపించుటకు సూర్యుడు, నక్షత్రములు పుట్టించిన అల్లాహ్, ఆధ్యాత్మిక మార్గదర్శనము చూపుటకు ఏదేని మార్గము నిర్ణయించక పోవడం సంభవమా? అనివారు పలికిరి. నిశ్చయముగా ఏవరైనను అతనిని ఆధ్యాత్మిక వస్తువులను చూచు కోరికను వెల్లడించినచో అల్లాహ్ అతని కొరకు మార్గమును చూపును. అతడు స్వయముగా పవిత్ర ఖురాన్ నందు ఇట్లునుడివెను. **"వల్లజీన జాహదూ ఫీన ల నహదియన్నహుం సుబులునా"** ఎవరైతె మమ్ములను కలుచుటకు ప్రయత్నించుదురో వారికి మేము తప్పక మార్గము చూపెదము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ధర్మముకు ప్రపంచము కంటే ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చు పద్దతిని, తమ సంఘమునకే గాక తమను నిరాకరించువారికి కూడ చూపెను. మన అల్లాహ్ జీవము గలవాడు. ప్రపంచ ధర్మసంబంధములైన కార్యములన్ని అతడే నడుపుతాడు. అతనితో ఎక్కువ సంబంధమును ఏర్పరుచుకొని, అతని సామిప్యమును చేరుట ఒక నిష్ఠాపరుని కర్తవ్యము. మార్గదర్శనము పొందని వాడు అల్లాహ్‌తోనే సహాయము, జ్ఞానము పొంది సత్యమును కనుగొనుట అనివార్యము. ప్రపంచమును సంస్కరించుట, మానవులందరిని అల్లాహ్ సన్నిధికి చేర్చుట, అల్లాహ్ కలయికతో నిరాశచెందిన వారి హృదయాలలో అతని కలయిక నమ్మకమును కల్గించుట, మూసా, ఏసుకీస్తు ఇతర ప్రవక్తల కాలమునందు జీవించు మానవుల విధానమును తెల్పుట, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కార్యము, సందేశము.

ఓ సోదరులారా! ప్రాచీన గ్రంధములు చదివి చూడుము. తమ పూర్వికుల చరిత్ర చదివిచూడుము. వారి జీవితములు ప్రపంచకాంక్షలు గలవిగా నుండెనా ! వారి కార్యములు కేవలం ప్రపంచ యుక్తులతోనే నడిచెనా? అల్లాహ్ ప్రీతిని పొందుటకు వారు దివారాత్రులు ఏడ్చేవారు. కృతార్ధులగువారు. అల్లాహ్ మహిమలకు, సంకేతములకు భాగస్వాములగువారు. ఈ జీవితమే వారికి ఒక ప్రత్యేకత నొసంగెను. కాని ఈకాలమునందు హిందువులు, క్రైస్తవులు, ఇతర జాతులకంటే ముస్లిములకు గల ప్రాముఖ్యత ఏమి? ఎట్టి ప్రత్యేకత లభించనిచో ఇస్లాం అవసరమేమి? ప్రత్యేకత గలదు. ఇది నిజము. కాని ముస్లిములు దానిని విస్మరించిరి. ఆ ప్రత్యేకత ఏమనగా ఇస్లాం నందు అల్లాహ్ సందేశము సదా వచ్చుచుండును. అల్లాహ్‌తో నేరుగా సంబంధము ఏర్పరుచుకొనవచ్చును. రసూలే కరీం సల్లల్లాహ్ అలైహి వసల్లం శుభములనగా ఇదేగదా! వారి శుభములనగా బి.ఎ లేదా యం.ఎ ఉత్తీర్ణులగుట కాదుగదా! ఒక క్రైస్తవుడు బి.ఎ లేదా యం.ఎ ఉత్తీర్ణులవడం లేదా? వారి శుభములనగా మనము ఒక పెద్ద పరిశ్రమను స్థాపించి నడపడం కూడ కాదుగదా?

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz